RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
తెలంగాణ తల్లి
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :245 ఆదివారం , డిసెంబర్ 28, 2025, పేజీలు -20 వెల :5/-

## ప్రతి పైసా ప్రజలకు ఖర్చు పెట్టాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ధనిక రాష్ట్రంలో సంపదను గత పాలకులు పంచకుండా అప్పులు చేశారని, పది సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లో జరిగిన సభలో భట్టి పాల్గొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వం 65 శాతం ఉచిత విద్యుత్ అందిస్తోందని అన్నారు ప్రజల అవసరాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, రైతుల కోసం 12, 500 కోట్ల రూపాయలను విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వడం ఏ దేశంలోనూ లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా ప్రభుత్వం -మిగతా2లో

## పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం

**3,400 తండాలను పంచాయితీలు చేసిన కెసిఆర్**

**గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంపు**

**కెసిఆర్ హయాంలోనే అభివృద్ధికి చిరునామా**

**రేవంత్ రెడ్డి గాలికి సిఎం అయ్యాడు**

**మహబూబాబాద్ సభలో కెటిఆర్ విసుర్లు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడిండ్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళ్లు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు.'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి -మిగతా2లో



## జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

కాంగ్రెస్ ఏడో గ్యారెంటీ ఇదేనా

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ కెటిఆర్ 2

## పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట

**నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో**

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పాడి రైతులకు అండగా నిలిచిందన్నారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. -మిగతా2లో



## సిద్దిపేట జిల్లాలో పులి సంచారం



**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :సిద్దిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు. మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్, తొగుట మండలం వరదరాజుపల్లి, గోవర్ధనగిరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. -మిగతా2లో

## నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

- ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం
- హైదరాబాద్‌కు నేరస్థులు రవాలంటే భయపడాలి
- కఠినంగా వ్యవహరిస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నాం
- గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య
- న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
- వార్షఇక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. -మిగతా2లో



**ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166గ ÷ల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది.**

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

**ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే**




తెలంగాణ పత్రిక ప్రతినిధి : దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు.నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర -మిగతా2లో

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

**అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి**

**మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి**

**రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ఈమేరకు డ్రగ్స్ కేసులపై -మిగతా12లో

## దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా

**దుందిబీ నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి -మిగతా2లో



## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

**ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు**

**23మందిపై అభియోగాలు..ఎ11గా నటుడు అల్లు అర్జున్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖటు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ -మిగతా2లో




## రాజీనామా చేసినా.. విజయం తనదే

**దానం నాగేందర్ ఆసక్తికర కామెంట్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను పోటీ చేయాల్సి వస్తే మళ్లీ విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ప్రతి పైసా ప్రజలకు ఖర్చు పెట్టాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశం

**-మొదటి పేజీ తరువాయి** :మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వడం ఏ దేశంలోనూ లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెపితేనే గత పాలకులకు ప్రజలు ఓట్లేశారని, కానీ పేదలకు ఒక్క ఇల్లు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు . ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని , మంచి చేశారనే కారణంతోనే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75 శాతం కాంగ్రెస్ సర్పంచ్‌లను ప్రజలు గెలిపించారని అన్నారు. ప్రతి పైసా ప్రజలకు ఖర్చు పెట్టాలనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని, ప్రజలు ఆశించినట్లుగానే రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

**-మొదటి పేజీ తరువాయి** : ప్రజల గొంతుక అయిన జర్నలిస్టులను అరెస్టు చేయడం, నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శనమని.. ప్రజాస్వామిక పరిరక్షణ అంటూ కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా .? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలపై శాంతియుతంగా వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లిన జర్నిలిస్ట్ నేతలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం నేతల అరెస్టు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే జర్నలిస్టుల గొంతును పోలీసు బలగాలతో నొక్కేసే కుట్ర అని ఆయన విమర్శించారు. కొత్త జీవో సాకుతో జర్నలిస్టుల అక్రిడిటేషన్లలో కోత విధించడం ద్వారా ప్రభుత్వం వారి ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం నిరంకుశత్వానికి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పరిరక్షణ పేరుతో ఇచ్చిన ఏడవ గ్యారెంటీ అంటే జర్నలిస్టులను అరెస్టు చేయడమేనన్నారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాల్సింది పోయి, ఉన్న వాటిని తొలగించడం ద్వారా ప్రభుత్వం వారి ఉపాధిని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని అన్నారు. మారుతి సాగర్, రమేశ్ హజారి, యోగానంద్, విష్ణువర్ధన్ రెడ్డి, రమణ కుమార్, కడకంచి వెంకట్ వంటి కీలక నేతలను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను, నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ, అక్రిడిటేషన్ల పునరుద్ధరణ కోసం సాగే పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

**-మొదటి పేజీ తరువాయి** : హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప-2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## రాజీనామా చేసినా..విజయం తనదే

**-మొదటి పేజీ తరువాయి** : రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా

**-మొదటి పేజీ తరువాయి** : మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

# పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట

**-మొదటి పేజీ తరువాయి** : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ.4,43,70,974 ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి, గొర్రెల పెంపకం చేపట్టాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం

**-మొదటి పేజీ తరువాయి** : 'ఒకప్పుడు ఏ ప్లలెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండే. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న (ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం. మా ఇద్దరి మధ్య పోటీ ఉంటుండె. దయన్న ఎప్పుడూ 'హే.. మీ శాఖ కంటే మా శాఖకే ఎక్కువ జాతీయ అవార్డులు వచ్చినయ్' అంటుండే. అది వాస్తవమే. దేశ జానాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్న తెలంగాణకు జాతీయ అవార్డులు ఎక్కువగా వస్తుండె' అని ఆయన గుర్తుచేశారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం. నాడు నాయకులు ఇంత అభివృద్ధి చేయడానికి బలం ఇచ్చింది పార్టీ కార్యకర్తలే. పెద్దోళ్లమని చెప్పుకునే నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలు మారలే. ఈ జిల్లాలో కడియం శ్రీహరి లాంటోళ్లు పార్టీ మారినా కార్యకర్తలు పార్టీ కోసం పని చేసిండ్రు. ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడిండ్రు. లగచర్ల గురించి మహబూబాబాద్‌లో 30 వేల మందితో బీఆర్ఎస్ మీటింగ్ పెడితే.. ఆ దెబ్బకు దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, జైల్లో పెట్టిన గిరిజన బిడ్డలను విడిచిపెట్టింది. ఇయ్యాల కూడా నాకు మహబూబాబాద్‌కు వస్తుంటే గుండెలనిండా సంతోషం అనిపించింది' అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాయమాటలను గుర్తుచేశారు. మాయ మాటలతో గద్దెనెక్కి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్ధాలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ దుమ్మెత్తిపోశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఆడపిల్లల పెళ్లిళ్లకు కేసీఆర్ ఒక లక్ష రూపాయలు మాత్రమే ఇస్తున్నడు.. నేను లక్ష రూపాయలతోపాటు తులం బంగారం కూడా ఇస్త అని రేవంత్‌రెడ్డి అన్నడు. కేసీఆర్ వృద్ధులకు రూ.2 వేల పింఛనే ఇస్తున్నడు.. నేను రూ.4 వేల పింఛన్ ఇస్త అన్నడు. కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నడు.. నేను గెలిస్తే ఇంట్లో ఇద్దరు ముసలోళ్లుంటే ఇద్దరికీ పింఛన్ ఇస్త అన్నడు. ఈ మాటలు చెప్పుకుంట సోనియాగాంధీ మీద, ప్రియాంకాగాంధీ మీద, రాహుల్‌గాంధీ మీద ఒట్లు పెట్టిండు. మరి రెండేళ్లలో ఏం చేసిండు రేవంత్‌రెడ్డి..?' అని ప్రశ్నించారు. 'ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిచ్చి అత్తెసరు మార్కులతోటి కాంగ్రెసోళ్లు గద్దెనెక్కిండ్రు. వంద రోజుల్లో ఏమేమో చేస్తమన్నరు. గ్యారంటీ కార్డులన్నరు. మరి ఈ రెండేళ్లలో ఏం పీకిండ్రని నేను అడుగుతున్నా. ఏం చేసింది కాంగ్రెస్ పార్టీ..? ఏమన్న అంటే ఫ్రీ బస్సు ఇచ్చినం అంటున్నరు. ఎవరికిచ్చిండ్రు ఫ్రీ బస్సు..? మహిళలకు ఫ్రీ బస్సట.. కానీ మొగోళ్లకు డబుల్ టికెటట. సదువునే పిల్లల బస్‌పాస్ చార్జీలు చాలానే పెంచిండ్రు. ఇట్ల అబద్ధాలు చెప్పి, అధికారంలోకి వచ్చి, మంచిగున్న రాష్ట్రాన్ని ఆగమాగం చేసింద్రు. ప్రజలు కూడా వాళ్ల మాటలు నమ్మిండ్రు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రూ.4 వేల పింఛన్ వస్తదనుకున్నరు. ధనిక రాష్ట్రమేగదా ఇస్తడని పొరబడ్డరు. మరి ఇప్పుడు ఆ ధనమంతా ఎక్కడికి పోయింది..? ఎక్కడి పోతుందంటే ఢిల్లీకి పోతున్నది' అని కేటీఆర్ ఆరోపించారు.

# సిద్దిపేట జిల్లాలో పులి సంచారం

**-మొదటి పేజీ తరువాయి** : పాద ముద్రల ఆధారంగా పులి సంచారాన్ని గమనించిన అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలకు పులి సంచారంపైన ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నిన్న ఇక్కడ పులి కాలి ముద్రలు కనిపిస్తున్నాయని సమాచారం వచ్చిందని.. దీంతో సిద్దిపేట రెంజ్ సిబ్బంది, మా సిబ్బంది అనుమానస్పదమైన స్థలాన్ని వెతకడం జరిగింది. ఇది మన వరదరాజుపల్లి శివారులో ఒక పోలంలో అనుమానస్పదంగా పాదముద్రలు కనిపించాయి. నిన్న రాత్రి నుండి దర్యాప్తు చేయడం జరిగిందని.. దాని కదలికలు ఇక్కడే కనిపించాయని.. మేము మూడు టీంలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి సిద్దిపేట మండలం తోర్నాల గ్రామం దిక్కు పోయినట్టు ఉందని అక్కడ కుడా పాద ముద్రలు కనిపిస్తున్నాయని తెలిపారు. పులితో అందరూ జాగ్రత్తగా ఉండాలని రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయంకాలం తమవెంటే ఇంటికి తీసుకరావాలని ఆయన చెప్పారు.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

**-మొదటి పేజీ తరువాయి** : సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ౹÷ల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి.. 166 కిడ్నాప్ కేసులు 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది మహిళలపై జరిగిన నేరాలు ఆరు శాతం పెరిగాయి. అందులో 405 అత్యాచారం కేసులు, 119 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. సైబర్ క్రైమ్ పై అవేర్‌నెస్ తీసుకురావడంతో చాలా వరకు కేసుల సంఖ్య తగ్గాయని సీపీ తెలిపారు. సోషల్ మీడియాలో అన్ని నేరాలపై అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. సైబర్ క్రైమ్ టీమ్ లు మెరుగ్గా పనిచేశారు.. ఈ ఏడాది 566 మంది సైబర్ నేరస్తులని అరెస్టు చేశామన్నారు.ప్రతి మంగళవారం, శనివారం ప్రజల్లోకి వెళ్లి అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. హైదరాబాద్ వాసుల నుండి మంచి స్పందన ఉంది. అత్యాశకు హద్దు ఉండదు అందులో భాగంగానే కొంతమంది సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారు.. డబ్బులు ఊరికే రావు అనేది ప్రజలందరూ గుర్తుంచు కోవాలి.. ఎవరు కూడా సైబర్ నేరస్తుల బారిన పడి బలి కావద్దు అని సూచించారు. 120 అకౌంట్లను సీజ్ చేసామన్నారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం గోల్ పెట్టుకుంది. ఆ గోల్‌కు తగ్గట్టుగా హైదరాబాద్ పోలీసులు నార్కోటిక్స్ టాప్ ప్రయారిటీగా పెట్టుకొని పని చేస్తున్నాము.. అందుకోసమే చిన్న విందును ఏర్పాటు చేసి ఓడిసిపి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ఈ ఏడాది 368 డ్రగ్స్ కేసులు నమోదు అయ్యాయి. ఆరున్నర కోట్ల రూపాయల డ్రగ్స్ ని సీజ్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో టీంల సంఖ్యను పెంచుతామని తెలిపారు. డ్రగ్స్ సప్లై చేసే నెట్‌వర్క్ నిషేధించేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. డ్రగ్స్ కు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ఉక్కు పాదం మోపపోతున్నాము.. పట్టుకున్న వారికి తగిన శిక్ష పడేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నాను. రాబోయే రోజుల్లో ఎన్‌డీపీఎస్ వింగ్ ఏర్పాటు చేసి డీసీపీ స్థాయి అధికారిని పెట్టబోతున్నాము ఈ ఏడాది 4463 మందికి శిక్షపడేలాగా చేశామన్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ నగరవాసులకు పెద్ద సమస్యగా మారింది. ఈ ఏడాది రోడ్డు యాక్సిడెంట్ చాలావరకు తగ్గాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ పై చాలాకాలంగా అవేర్‌నెస్ చేస్తూ వస్తున్నాము. 49732 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము.. హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు.డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశాము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశాము.. తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం కరెక్ట్ కాదని సీపీ సజ్జనార్ తెలిపారు.

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

**-మొదటి పేజీ తరువాయి** : 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. ఉఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు. కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

# ఎస్వీ ఫంక్షన్ హాల్ పై ఆరోపణలు.. రాజకీయ కక్ష సాధింపే

- ఉచితంగా వాడుకున్నప్పుడు నిబంధనలు గుర్తుకు రాలేదా?
- పన్నుల సవరణ కోరాము తప్పు.. ఏగ్గొట్టలేదు.
- గత పదేళ్ల సి,ఎస్,ఆర్ నిధుల గోల్‌మాల్‌పై నోరెందుకు మెదపరు?
- భిక్కనూరు మండల నేతల పై ఫంక్షన్ హాల్ యాజమాన్యం నిప్పులు.

భిక్కనూరు, డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలోని 'ఎస్వీ ఫంక్షన్ హాల్' పై గత కొద్దిరోజులుగా కొంతమంది వార్డు సభ్యులు, స్థానిక నాయకులు చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని యాజమాన్యం స్పష్టం చేసింది. శనివారం ఈ మేరకు యాజమాన్యం ఒక పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ.. తమపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించింది. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, వ్యక్తిగత లాభం కోసం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని వ్యాపారాలను దెబ్బతీయాలని చూడటం సిగ్గుచేటని మండిపడింది.

రాజకీయ నిరాశే ఆరోపణలకు మూలం!

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక, రాజకీయంగా ఏదుర్కోలేకనే తమపై



బురద జల్లుతున్నారని యాజమాన్యం ఆరోపించింది. "అధికారం ఉన్నంత కాలం ఇదే ఫంక్షన్ హాల్‌లో తమ పార్టీ సమావేశాలను,కార్యక్రమాలను ఉచితంగా నిర్వహించుకున్నప్పుడు వీరికి నిబంధనలు గుర్తుకు రాలేదా?" అని సూటిగా ప్రశ్నించింది. ఇప్పుడు ఉచిత సేవలు ఆగిపోవడంతోనే పన్నుల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.

పన్నుల నిర్ధారణలో హేతుబద్ధత ఏక్కడ?

ఫంక్షన్ హాల్ పన్నుల విషయంలో ఉన్న సాంకేతిక అంశాలను యాజమాన్యం వివరించింది. జిల్లా కేంద్రంలోని హాల్స్‌కు, మండల కేంద్రంలోని తమ హాల్‌కు ఒకే రీతిన పన్నులు విధించడం సరికాదని పేర్కొంది. పన్ను సవరణ కోసం తాము అధికారుల కు విన్నవించామని, న్యాయబద్ధమైన పన్ను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పన్ను ఏగ్గొట్టే ఉద్దేశం తమకు లేదని, అధికారులు క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించాలని కోరింది.

సి,ఎస్,అర్ నిధులపై ఎందుకు మౌనం?

గ్రామాభివృద్ధిపై ప్రేమున్నట్లు నటిస్తున్న నాయకులు.. గత పదేళ్లలో మండలంలో జరిగిన అక్రమాల పై ఎందుకు మాట్లాడటం లేదని యాజమాన్యం ప్రశ్నించింది.కార్పొరేట్ కంపెనీల నుంచి వచ్చిన కోట్ల రూపాయల సి,ఎస్, ఆర్ నిధులు ఏమయ్యాయి?గత పాలనలో జరిగిన భూ కబ్జాలు, అక్రమ వెంచర్ల వాటాల సంగతేంటి?అవినీతి సొమ్ముతో జేబులు నింపుకున్న వారు నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదమని ఏద్దేవా చేసింది.

చట్టానికే కట్టుబడి ఉంటాం..

తమ వ్యాపారం ఏప్పుడూ ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఉంటుందని, అధికారులకు సహకరిస్తామని యాజమాన్యం స్పష్టం చేసింది. రాజకీయ ఒత్తిళ్లకు భయపడే ప్రసక్తే లేదని, ఇకనైనా అసత్య ప్రచారాలు ఆపకపోతే బాధ్యుల గత చరిత్రను సాక్ష్యాలతో సహా బయటపెట్టి, న్యాయపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించింది. ఈ రాజకీయ డ్రామాలను ప్రజలు గమనించాలని కోరింది.

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి రామ్ రెడ్డి.

- పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించి పోలీసులకు పలు సూచనలు.
- న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి.



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను డిసిపి రామ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లోని పలు ఫైళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని పెద్దపల్లి జిల్లా ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతత వాతావరణంలో పండుగలు జరుపు కోవాలని శాంతి భద్రతలకు విగతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీజే సౌండ్ పెట్టి ఇతరులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని రోడ్ల మీదకు వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై లక్ష్మణరావు రూరల్ ఎస్సై మల్లేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జన్నారం గడ్డ.. వరంగల్ జిల్లాకు కమిషనర్: బానేష్ జాడికి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 27:

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్‌పల్లి గ్రామం నుంచి మరో ఆణిముత్యం వెలుగులోకి వచ్చింది. సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న బానేష్ జాడి, ప్రతిష్టాత్మకమైన 'ది స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజేషన్' వరంగల్ జిల్లా కమిషనర్‌గా ఎంపికయ్యారు. ఒక మారుమూల గ్రామం నుండి వెళ్ళి, జిల్లా స్థాయి కీలక పదవిని దక్కించుకోవడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. నేతకాని కుల సంఘం ఆధ్వర్యంలో సత్కారం బానేష్ జాడి నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ, జన్నారం మండల నేతకాని కుల సంఘం నాయకులు ప్రత్యేక అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయనను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. సొంత ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చినందుకు నాయకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గౌరవం: కామన్‌పల్లి వాసిగా జిల్లా స్థాయి అధికారిగా బాధ్యతలు చేపట్టడం గ్రామానికి దక్కిన గౌరవం. సేవా దృక్పథం: విద్యార్థులలో క్రమశిక్షణ, సేవా భావం పెంపొందించే స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థను వరంగల్ జిల్లాలో బలోపేతం చేస్తానని బానేష్ ధీమా వ్యక్తం చేశారు. కుల సంఘం మద్దతు: బానేష్ జాడి సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తి దాయకమని నేతకాని సంఘం నేతలు కొనియాడారు. లక్ష్యం: క్రమశిక్షణతో కూడిన సమాజం సన్మానం అనంతరం బానేష్ జాడి మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వరంగల్ జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను విస్తృతం చేస్తానని ప్రకటించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తయారు చేయడమే తన ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. తన ఎదుగుదల కు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# సరస్వతి శిశు మందిర్ లో పనులు వేగవంతం



భిక్కనూరు, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం తిరిగి పున: ప్రారంభిస్తున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త చెదారాలు,గడ్డిని మొదలు వాటిని తొలగించి ఆవరణ మొత్తం శుభ్రంగా చేయడం జరిగింది, పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం,టాయిలెట్ల వసతుల పనులు కూడా పూర్తి స్థాయిలో అన్ని రకాల సౌకర్యాలతో ఏర్పాట్లు చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, దేవాలయ పున: నిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ అందె దయాకర్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ గంగల భూమయ్య, కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ లింగాల రాజబాబు గౌడ్, గోసు రాము, తదితరులు పాల్గొన్నారు.

# వెదురు వస్తువుల తయారీతో అడవి బిడ్డలకు నూతన జీవనోపాధి

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 27:

జన్నారం మండలంలోని అడవిపై ఆధారపడే బతుకులు ఇప్పుడు సరికొత్త దారిని వెతుక్కుంటున్నాయి. వెదురును కేవలం తడకల కోసమే కాకుండా, మన ఇళ్లను అందంగా తీర్చిదిద్దే కళాఖండాలుగా మార్చవచ్చని ఇందన్ పల్లి, తాళ్ళపేట్ అటవీ శాఖ అధికారులు నిరూపిస్తున్నారు.

నాయకపుగూడెంలో మార్పుల గాలి:

శుక్రవారం సాయంత్రం నాయకపుగూడెంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురు వస్తువుల తయారీ కేంద్రాన్ని అటవీ క్షేత్రాధికారి సుష్మా రావు మరియు సిబ్బంది సందర్శించారు. మహిళలు తమ చేతులతో వెదురును ఎంత చాకచక్యంగా మలుస్తున్నారో చూసి అధికారులు ముగ్ధులయ్యారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన మహిళలు తయారు చేసిన గాజులు, ఇతర అలంకరణ సామాగ్రి



అమ్మకపు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించి, వారి ప్రతిభను కొనియాడారు.

మహారాష్ట్ర స్ఫూర్తి - స్వయం ఉపాధి బాట:

నాయకపుగూడ గ్రామస్తులకు వెదురుతో వినూత్న వస్తువులు చేయడం నేర్పించడానికి వారిని మహారాష్ట్రలోని తాడోబా పులుల సంరక్షణ ప్రాంతాని కి అటవీ శాఖ తీసుకెళ్లింది. అక్కడ స్థానిక గిరిజనులు వెదురుతో అద్భుతాలు చేస్తూ ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుంటున్నారో చూసి వచ్చిన మన ప్రజలు, ఇప్పుడు అదే స్ఫూర్తితో అలంకరణ వస్తువుల తయారీని జీవనోపాధిగా మార్చుకుంటున్నారు. దీనివల్ల అడవిలో వెదురు నరికివేత తగ్గి, పర్యావరణానికి మేలు జరుగుతుంది.

అటవీ సంరక్షణ మన బాధ్యత:

ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు గట్టి పిలుపునిచ్చారు: అటవీ సంపదను దోచుకునే కలప, ఇసుక దొంగల సమాచారాన్ని వెంటనే అధికారులకు చేర వేయాలి. అమాయక వన్యప్రాణులను వేటాడే వారి వివరాలు తెలిస్తే అటవీ శాఖకు సహకరించాలి. ఈ కార్యక్రమంలో అటవీ ఉప క్షేత్రాధికారి మమత, విభాగ అధికారులు రవి, నయిదా, సంస్థల ప్రతినిధులు వెంకట్, దేవేందర్ మరియు రక్షణ దళ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో 28 న గొర్రెపాటి మాధవరావు స్మారక సభ



విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, తెలంగాణ పత్రిక

మానవ హక్కుల ఉద్యమ నేత,సీనియర్ న్యాయవాది,అభ్యుదయ వాది గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగర కేంద్రం ఎల్లమ్మ గుట్ట లో మాధవరావు ఇంటి వద్ద ఈ నెల 28 ఆదివారం ఉదయం 11 గంటలకు స్మారకోపన్యాస సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం నిజామాబాద్ లోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్,అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆఫీస్ ఆవరణలో అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు,మానవ హక్కుల వేదిక జిల్లా ప్రతినిధులు కలసి ఆవిష్కరించారు. స్మారకోపన్యాస సభకు ముఖ్య అతిథిగా నల్సార్ న్యాయ శాస్త్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీ కృష్ణదేవరావు, మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.జీవన్ కుమార్ హాజరువుతున్నారని ప్రతినిధులు తెలిపారు.. పెన్షనర్స్ యూనియన్ నాయకులు రామ్మోహన్ రావ్, సిర్ప హనుమాండ్లు, ఈవిఎల్ నారాయణ, లావు వీరయ్య, సిర్ప లింగయ్య, రాధా కిషన్, ప్రసాదరావు, ప్రేమలత, దీన సుజన, పుష్పవల్లి, అమీరుద్దీన్, బాల దుర్గయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు..

# పాలనాధికారులు వర్సెస్ యాజమాన్యం... ఇప్పుడు బంతి అధికారుల కోర్టులో

- రాజకీయ వర్సెస్ యాజమాన్యం.. ఇప్పుడు బంతి అధికారుల కోర్టులో!
- నిజానిజాలు తేల్చాల్సిన బాధ్యత యంత్రాంగంపైనే.
- ఒకవైపు ప్రజాప్రతినిధుల ఆరోపణలు.. మరోవైపు యాజమాన్యం కౌంటర్.
- పన్నుల లెక్కలు, నిబంధనలపై స్పష్టత రావాల్సి ఉంది.

భిక్కనూరు, డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలోని 'ఎస్వీ ఫంక్షన్ హాల్' చుట్టూ తిరుగుతున్న వివాదం ఇప్పుడు మండలంలో రాజకీయ సెగలు పుట్టిస్తోంది. గత కొద్దిరోజులుగా వార్డు సభ్యులు, స్థానిక నాయకులు చేస్తున్న ఆరోపణలు, వాటికి యాజమాన్యం ఇస్తున్న వివరణలతో పరిస్థితి "ఆరోపణలు-ప్రత్యారోపణల" పర్వంగా మారింది. ఈ నేపథ్యంలో అసలు నిజమేంటి? నిబంధనల ఉల్లంఘన జరిగిందా? లేక రాజకీయ కక్ష సాధింపా? అనేది తేల్చాల్సిన బాధ్యత ఇప్పుడు అధికారుల భుజస్కంధాలపై పడింది. మొత్తానికి ఈ వివాదంలో బంతి ఇప్పుడు అధికారుల వద్ద నిలిచింది.



వివాదం నేపథ్యం:

ఎస్వీ ఫంక్షన్ హాల్ యాజమాన్యం శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తమపై జరుగుతున్న ప్రచారం కేవలం రాజకీయ అక్కసుతో కూడుకున్నదేనని కొట్టిపారేసింది. గతంలో అధికారం ఉన్నప్పుడు ఇదే హాల్‌ను ఉచితంగా వాడుకున్న వారు, ఇప్పుడు అధికారం పోయాక నిబంధనల పేరుతో వేధిస్తున్నారని మండిపడింది. ముఖ్యంగా జిల్లా కేంద్రం, మండల కేంద్రం మధ్య పన్నుల వ్యత్యాసాన్ని అధికారులు గమనించాలని, తాము పన్ను సవరణ కోరామే తప్ప ఏగ్గొట్టలేదని స్పష్టం చేసింది.

అధికారుల నిర్ణయంపైనే సర్వత్రా ఆసక్తి:

ఒకవైపు స్థానిక నాయకులు హాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారుల పై ఒత్తిడి తెస్తుండగా, మరోవైపు యాజమాన్యం తాము చట్టబద్ధంగానే ఉన్నామని, గత పదేళ్లలో జరిగిన సి,ఎస్,ఆర్ నిధుల మళ్లింపుపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తోంది.

ఏవరి ఆరోపణల్లో నిజం ఉంది?

పన్నుల నిర్ధారణలో అధికారుల లెక్కలు సవాలక్ష ప్రశ్నలకు తావిస్తున్నాయా? రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గుతారా లేక నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారా? ఈ ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాల్సి ఉంది. కేవలం రాజకీయ నాయకుల మాటలనో, లేదా యాజమాన్య వివరణనో పరిగణనలోకి తీసుకోకుండా రికార్డుల ప్రకారం వాస్తవాలను బయటపెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఈ విషయంలో జాప్యం చేయకుండా వాస్తవాలను నిర్ధారించి, భిక్కనూరు ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే ఈ రాజకీయ డ్రామాలకు తెరపడే అవకాశం ఉంటుంది.

## ఆదర్శ గ్రామంగా పూసుకుంట ని తీర్చిదిద్దుతాం మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

దమ్మపేట మండలంలోని గిరిజన కొండరెడ్ల మారుమూల గ్రామమైన పూసుకుంట గ్రామాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ కలిసి సందర్శించారు ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం అందించిన ఆయిల్ ఫామ్ తోటలకు తగిన నీటి వసతి కల్పించేందుకు ఐటీడీఏ సహకారంతో సోలార్ విద్యుత్ ద్వారా ఏర్పాటు చేసిన బోరు మోటార్ ను యాట్ల లోకనాధ్ రెడ్డి వ్యవసాయ పొలంలో ప్రారంభించారు అనంతరం గ్రామంలోని వితంతు మహిళ యాట్ల శ్రీదేవి పిండి మిల్లును ప్రారంభించడంతో పాటు ఐటీడీఏ పరిధిలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించి యాట్ల రాజు రెడ్డి ఇంటి నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు సోలార్ విద్యుత్ లైట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి గ్రామస్తులకు అంకితం చేశారు. ఇటీవల ఈ గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ అభ్యర్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ గ్రామస్తుల ద్వారా వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు పూసుకుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ కి ఐటీడీఏ పీవో కి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు 'రక్ష'.. గొర్రె కాపరులకు భరోసా!

– జన్నారం మండలంలో ముమ్మరంగా నట్టల నివారణ కార్యక్రమం





తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 27

జన్నారం మండల పశువైద్య శాఖ కీలక అడుగు వేసింది. పశువులకు ప్రాణాంతకమైన వ్యాధులు సోకకుండా, ముందస్తు జాగ్రత్తగా మండలంలోని పలు గ్రామాల్లో 'నట్టల నివారణ' యజ్ఞంలా సాగుతోంది. శనివారం రోటిగూడ మరియు చింతలపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఈ శిబిరానికి గొర్రెల కాపరుల నుంచి విశేష స్పందన లభించింది. ఒక్కరోజే 4,000 జీవాలకు మందు పంపిణీ మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి జీవాలకు మందులు వేశారు. మొత్తం 3,200 గొర్రెలు, 800 మేకలకు నట్టల నివారణ ద్రావణాన్ని తాగించారు. వైద్యాధికారి సూచనలు: "అశ్రద్ధ వద్దు – ఆరోగ్యాన్ని కాపాడుదాం" ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ గొర్రెల కాపరులతో ముచ్చటిస్తూ కొన్ని కీలక సూచనలు చేశారు చలికాలం సవాలు: "ప్రస్తుతం చలి తీవ్రత పెరుగుతోంది, ఈ సమయంలో జీవాలు త్వరగా నీరసించి రోగాల బారిన పడతాయి. నట్టల నివారణ మందులు వేయడం వల్ల వాటిలో అంతర్గతంగా పోరాడే శక్తి పెరుగుతుంది." ఆర్థిక ప్రయోజనం: నట్టలు నివారించబడటం వల్ల జీవాలు తీసుకునే ఆహారం ఒంటికి పట్టి, అవి ఆరోగ్యంగా పెరుగుతాయని, దీనివల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని వివరించారు. ముగింపు కేవలం మందుల పంపిణీకే పరిమితం కాకుండా, రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ సాగిన ఈ కార్యక్రమం సక్సెస్ అయ్యింది. కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో రెండు ఏటీఎంలు తగులబెట్టి 30 లక్షల దోపిడీ

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, తెలంగాణ పత్రిక

ఇన్నాళ్ళు తెలంగాణలోని మహారాష్ట్ర కర్నాటక బార్డర్ లలో రెచ్చిపోయిన ఏటీఎం దొంగలు ఈసారి ఏకంగా నిజామాబాద్ నగరాన్నే టార్గెట్ చేసుకున్నారు. నిజామాబాద్ లో రెండు వేర్వేరు చోట్ల ఏటీఎం మెషీన్లను ధ్వంసం చేశారు. సాధ్యం కాకపోవడంతో ఏకంగా గ్యాస్ కట్టర్ లతో కాల్చి మరీ 30 లక్షలకు పైగా దోచుకెళ్లారు.. నగర నడిబొడ్డున ఈ దోపిడీ జరగడం పోలీసులకు సవాల్ గా మారింది. నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు దుండగులు ఏటీఎంల చోరీకి పాల్పడ్డారు. బైక్ పై వచ్చిన దొంగలు ఎస్.బీ.ఐ ఏటీఎంలోకి చొరబడ్డారు. అందులోని ఏటీఎంను ధ్వంసం చేశారు. కానీ యంత్రం తెరుచుకోకపోవడంతో ఏకంగా తగలబెట్టారు. అనంతరం ఏటీఎంలోని సుమారు రూ. లక్షల నగదును



దోచుకెళ్లారు. నాలుగో ఠాణా పరిధిలోని మరో ఏటీఎం దోపిడీ చోటు చేసుకుంది.. ఇక్కడి ఏటీఎం కూడా తెరుచుకోకపోవడంతో దానికి కూడా నిప్పు పెట్టారు. అందులోని దాదాపు లక్షల నగదును దోచుకున్నారు. రెండు ఏటీఎం లలో కలిసి 30 లక్షల వరకూ దోపిడీకి గురైనట్లు పోలీసులు గుర్తించారు.. మిగతా చాలా డబ్బు కాలిపోయినట్లు కూడా తెలిసింది.. ఒకేరోజు నిజామాబాద్ నగరంలో రెండు ఏటీఎంల చోరీ ఘటనలు సంచలనంగా మారాయి.. ఇన్ ఛార్జ్ పోలీసు కమిషనర్ రాజేష్ చంద్ర రెండు



ఏటీఎం కేంద్రాలను పరిశీలించారు. అంతకు ముందు డీసీపీ బసవ రెడ్డి, ఎసిపి రాజా వెంకట్ రెడ్డిలు రెండు ఏటీఎం కేంద్రాలను పరిశీలించారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. ఓసారి బైక్, మరోసారి కారులో రెక్కీ నిర్వహించిన అనంతరం దోపిడీకి పాల్పడ్డట్లు తెలుస్తోంది.. ఏదేమైనా నిజామాబాద్ నగరంలో ఒకేరోజు సినీ ఫక్కీలో రెండు ఏటీఎంల దోపిడీ కలకలం రేపుతోంది.. దోపిడీలో తగలబెట్టడం లాంటి కొత్త టెక్నిక్‌లు నిజామాబాద్ నగరంలో సైతం వాడేంత ధైర్యం చేయడం కలవరానికి గురి చేస్తోంది..

# ఇచ్చిన హామీ మేరకు బీటీ రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలంలోని కొలనూరు గుట్టలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర కు కొలానూర్ నుండి ఓదెలకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ నుండి సమ్మక్క గద్దెల వరకి స్థానిక ఎమ్మెల్యే 95 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓదెల మండలం కొలనూర్లో సమ్మక్క, సారలమ్మ జాతరను 48 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు మహారాష్ట్ర నుంచి నాలుగు లక్షలకు పైగా భక్తులు వచ్చి మొక్కులు సమర్పించుకుంటారు. మేడారం నుంచి కోయపూజారులు వచ్చి నాలుగు రోజులపాటు పూజలు చేయడం ప్రత్యేకత. జాతర చుట్టూ మూడుగుట్టలు ఉన్నాయి. మండలంలోని అతిపెద్ద దేవస్థానం సమ్మక్క సారలమ్మ జాతరని మేడారం తర్వాత అతిగా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకునే ఈ వనదేవతల దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం డి ఎం ఫిఫ్టీ నిధుల నుండి 95 లక్షలు హెచ్చించి బీటీ



రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని ఈ రోడ్డు 33 ఫీట్ల వెడల్పుతో చేయడం జరుగుతుందని దీన్ని రైతులంతా సహకరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. వన దేవతల దర్శనానికి వచ్చిన తరుణంలో తనకు చాలామంది ఈ సమస్య గురించి చెప్పడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం నిర్మాణం చేపడుతున్నామని అన్నారు త్వరలో కొలనూరు రైల్వే స్టేషన్ నుండి సమ్మక్క గద్దల వరకు మరో రోడ్డు నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్



చీకట్ల మొండయ్య సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన సర్పంచులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ పల్లె కనకయ్య తంగేళ్ల నర్సింహారెడ్డి రంగు మల్లేష్ గౌడ్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి గుండేటి ఐలయ్య యాదవ్ కోట సత్యనారాయణ రెడ్డి బైరి రవి గౌడ్. కుంచం మల్లయ్య సామ శంకర్ ఉపసర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ అయిన ఏటీఎంలను పరిశీలించిన ఇన్ ఛార్జ్ పోలీసు కమిషనర్

– ఐదు స్పెషల్ టీంల ఏర్పాటు, ముమ్మరంగా తనిఖీలు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, తెలంగాణ పత్రిక

నిజామాబాదు నగరంలో టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్ర బ్రాంచ్ కు సంబంధించిన డెవలప్మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏ. టి. ఎమ్ అలాగే టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్.బి.ఐ బ్యాంక్ ఏ. టి. ఎమ్ లలో 30 లక్షల దోపిడీ జరిగింది.. ఆ రెండు సంఘటన స్థలాలను నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ ఎం. రాజేష్ చంద్ర పర్యవేక్షించారు. ఏటీఎంల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, చోరీ జరిగిన విధానం, దొంగలు వచ్చి వెళ్లిన మార్గాలను అధ్యయనం చేశారు.. సీసీటీవీ ఫుటేజ్ సేకరణ: ఏటీఎం లోపలి పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను సేకరించి విశ్లేషణకు ఆదేశించారు.. ప్రత్యేక బృందాల ఏర్పాటు: క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీస్ బృందాలతో మరియు 5 ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ముఖ్యంగా ఏటీఎంలు,



బ్యాంకులు, జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంచారు. జిల్లా లోకి ఇతర రాష్ట్రాల దొంగలు వచ్చి వెళ్ళే పాయింట్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఏటీఎం భద్రతను బలోపేతం చేయడానికి బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకొని అలారం వ్యవస్థలు, అదనపు సీసీటీవీలు, లైటింగ్ మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో శాంతిభద్రతలు రాకాపాడేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించారు. నిందితుల గుర్తింపు, పట్టుకునే ప్రక్రియ ను



వేగవంతం చేయాలని దర్యాప్తు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యలతో నగరంలో భద్రత మరింత బలోపేతం చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తునదని తెలియజేసారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డీసీపీ జి.బస్వారెడ్డి, నిజామాబాదు ఏసిపి రాజా వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, 4 టౌన్ ఎస్హెచ్ఓ సతీష్ కుమార్ , టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, 4 టౌన్ ఎస్ఐ గంగాధర్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# కస్తూరిబాలో అధునాతన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తా

– 20 లక్షలతో అదరపు తరగతి గది మరియు టాయిలెట్స్ ప్రారంభం..

– పాఠశాలలో మంచినీటి సమస్య లేకుండా చేస్తాం..

– ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక )

సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో 20 లక్షల రూపాయల తో నిర్మాణం చేపట్టిన మదనపు తరగతి గది మరియు టాయిలెట్స్‌ను శనివారం రోజున ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణా రావు నీ ప్రత్యేక అధికారి స్వప్నతో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్వాగత నృత్యంతో పాటు విద్యార్థినిలు చేసిన పిరమిడ్ను ఎమ్మెల్యే స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. పెద్దపల్లి నియోజకవర్గంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సుల్తానాబాద్ మండలంలో ఉన్న కస్తూరిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందని ఈ



పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని విద్యార్థులు 10వ, 12వ తరగతిలో చక్కటి ఫలితాలను తీసుకు వచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో మరో కొంత మంది విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యంకు ఇబ్బందులు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే మంచినీటి ఇబ్బందిని తొలగించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరో 20 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదిల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు కొందరు పెడదారి పడుతున్నారని వారిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో డ్రగ్స్‌ను



నిర్మూలి ంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి వాటి పై శ్రద్ధ వహిస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తం గా మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు కృషి చేస్తా మని పేర్కొన్నారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్. పోచంపల్లి చిన్నయ్య, శ్రీ రంగారావు, తిరుమలరావు, నామని రాజిరెడ్డి, వీర గొని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత విజయేందర్ రెడ్డి, లతోపాటు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల తోపాటు పలువురు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

ఆదివారం,
డిసెంబర్ 28 2025
కరీంనగర్



# నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు..

- ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- పంటల మార్పిడితోనే భూసారం పెంపు..
- రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి..
- ఆయిల్ ఫామ్ ద్వారా అధిక లాభాలు..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.95 లక్షల రూపాయలతో నూతన తారు రోడ్డు నిర్మాణానికి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి మరియు మీర్జంపేట గ్రామాల్లో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ కోసం 2 కోట్ల 55 లక్షల రూపాయలతో ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం రోజున ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.రోడ్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధచూపాలన్నారు. అలాగే రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. దీనివల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు.





ఆయిల్ ఫామ్ పంటలను వేసేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ పంట వల్ల సుదీర్ఘకాలం లాభాలు వస్తాయన్నారు. వచ్చే జూన్ మాసంలో రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చేందుకు పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులతో సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. రైతులకు మేలు చేయడమే ఒక రైతు బిడ్డగా తన ధ్యేయమని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని టేలెంట్ ప్రాంతం నుండి కాలువ నీరు ప్రాంత రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతామని తెలిపారు. నియోజకవర్గంలోని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు ఉపాధి హామీ పథకం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గతంలో తాను సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చినప్పుడు ప్రజల కోరిక మేరకు బీటీ రోడ్డుల నిర్మాణానికి హామీ ఇచ్చానని ఆ హామీ నెరవేర్చడానికి కోట్ల రూపాయల నిధులతో మీ ముందుకు వచ్చానని తెలిపారు. అలాగే రోడ్లపై కేజీ వీల్స్ నడపకుండా చూడాలని రైతులను కోరారు.రోడ్డు నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు 33ఫిట్ల రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీలు ఎంపీపీలు మార్కెట్ చెర్మన్, సింగల్ విండో చెర్మన్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాళ్ళు మొక్కుతా.. నా భర్తను ఇండియాకు రప్పించండి..!

- అబూ ధాబిలో మతిస్థిమితం కోల్పోయి ఆకలికి భిక్షాటన చేస్తున్న తెలంగాణ యువకుడు శ్రీరామ్..

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, తెలంగాణ పత్రిక

గల్ఫ్ రంగుల ప్రపంచం అనే దానికి దూరపు కొండలు నునుపు అనే సామెత సరిగ్గా సరిపోతుంది.. ఆర్థిక కష్టాల అప్పుల నుంచి బయట పడేందుకు కుటుంబాన్ని పోషించుకోవాలని నాలుగు రాళ్ళు వెనకేసుకుందామని అనేక కలలు కంటారు వలస జీవులు.. అలా గల్ఫ్ బాట పట్టే ఎంతో మందికి అక్కడ ఫ్లైట్ దిగిన కొద్ది గంటల్లోనే కలలు కల్లలు అవుతాయి.. ఉద్యోగం లేదని, మోసపోయామని కనీసం తిరిగి రావడానికి కూడా డబ్బులు లేక అక్కడే ఉండి ఏదో ఒక పని చేస్తూ కుటుంబాలకు దూరం అవుతున్న ఉదంతాలు కోకొల్లలు.. ఇదే కోవకు చెందిన మరో కష్ట జీవి సంఘటన కలిచి వేస్తోంది. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పర్మల్ల తండాకు చెందిన మాలోత్ శ్రీరాం నవంబర్ 11న క్లీనర్ వీసాపై అబుధాబి వెళ్లాడు.. నవంబర్ 13న అంటే వెళ్ళిన మూడ్రోజులకే లేబర్ క్యాంపు నుంచి అదృశ్యమయ్యాడు. మతి స్థిమితం కోల్పోవడంతో





ఎక్కడెక్కడికి వెళ్తున్నాడో అతనికి కూడా తెలియదు.. నెల రోజుల తర్వాత తిరిగి ఎలాగోలా క్యాంపునకు చేరుకున్నాడు.. కానీ కంపెనీ వారు లోనికి అనుమతించలేదు. అప్పటికే పారిపోయాడని కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదైంది.. డిపోర్టేషన్ కోసం 4,500 దినార్లు అంటే రూ. లక్షా పదివేలు జరిమానా చెల్లించాలని డిమాండ్ చేస్తోంది.. ప్రస్తుతం అబు ధాబిలోని ముసఫా ప్రాంతంలో ఆశ్రయం, ఆహారం లేక రోడ్లపై భిక్షాటన చేస్తున్నాడు శ్రీరామ్.మరోవైపు మతిస్థిమితం కోల్పోవడం ఉద్యోగం లేక స్వదేశానికి ఇంటికి రాలేక కనీసం భోజన వసతి లేక నరకయాతన అనుభవిస్తున్నాడు.. ఈ పరిస్థితులన్నీ తెలిసి శ్రీరామ్ భార్య సునీత కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. పేదరికంతో ఉన్న తాము ఆ ఖర్చు భరించే పరిస్థితుల్లో లేమని శ్రీరాం భార్య సునీత గోడు వెళ్ళబోసుకుంటోంది. సీఎం రేవంత్ రెడ్డి తమకు సాయం చేయాలని తన భర్తను స్వదేశానికి రప్పించాలని వేడుకుంటున్నారు.. ఈ మేరకు హైదరాబాద్ లో నిర్వహించిన సీఎం ప్రవాసీ ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. మరోవైపు తన భర్తను కాపాడాలని క్షేమంగా ఇంటికి తీసుకువచ్చేలా సాయం చేయాలని తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డిని కలిసి కూడా విన్నవించారు. జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ లు స్పందించి తమ బావ శ్రీరాంను ఆదుకోవాలని బావమరిది లాల్ సింగ్ వేడుకుంటున్నారు. మా అక్క వారి పిల్లలు రోజూ ఏడుస్తున్నారని తెలంగాణ పత్రికతో తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

- ప్రభుత్వ దవాఖానలో క్లిష్టమైన అర్థోస్కోపిక్ వైద్యం
- వైద్యులకు నా అభినందనలు..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన 51 సంవత్సరాల వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధ పడడంతో ఆ వ్యక్తికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ కి సూచించగా ఎమ్మెల్యే సూచనల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ క్లిష్టతరమైన ఈ సర్జరీని ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ ద్వారా అధునాతన పద్ధతిలో సర్జరీ చేపించడం జరిగిందనీ ఈ సర్జరీ చేపించడానికి ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందనీ ఈ సర్జరీని పెద్దపల్లి జిల్లాలోనీ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా చేయడం జరిగిందనీ ఈ సర్జరీలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ శశికాంత్, ఆర్థ్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ వినయ్ డాక్టర్ భవాని లకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట



విజయరమణ రావు అభినందనలు తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 26 సంవత్సరాల నిండు గర్భిణి మహిళ కవల పిల్లలతో పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రికి పురుటి నొప్పులతో రావడంతో ఆ మహిళకు ఆసుపత్రిలో అన్ని రకాల పరిక్షలు చేపించడం జరిగింది. ఈమెకు రక్త పరీక్షలో రక్తకణాలు 50 వేలుగా ఉన్నట్టుగా నిర్ధారించడం జరిగింది. అలాగే సదరు మహిళకు హై బి పి కూడా ఉండడము మూలంగా చేయబోయే ఆపరేషన్ క్లిష్టంగా వుంటుంది అని డాక్టర్లు తెలియజేయగా ఈ క్రమములో కొత్తపల్లి సర్పంచ్ శ్రీ పెర్క రిబ్కా సంతోష్ వెంటనే ఆ మహిళ ఆరోగ్య పరిస్థితిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కి తెలియజేయడం జరిగిందనీ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆ గర్భిణీ మహిళకు పెద్దపల్లి ప్రభుత్వా సుపత్రిలోనే ఆపరేషన్ చేయాలనీ ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ కి చెప్పడం జరిగిందనీ వెంటనే స్పందిచిన సూపరింటెండెంట్ ఆ గర్భిణి మహిళకు అత్యవసరంగా శస్త్రచికిత్స చేపించారు ఆపరేషన్ చేసిన వైద్య బృందం డాక్టర్ మిరాజ్ ఫాతిమా డాక్టర్ భవాని. పుట్టిన కవల పిల్లలను ఎస్ ఎన్ సీ యూ లో అడ్మిట్ చేయడం జరిగిందనీ తల్లిని ఐసీయూలో వుంచి చికిత్స అందిస్తున్నారు. అదేవిదంగా రక్తకణాలు కూడా ఎక్కించారు ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ నీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు గ అభినందించారు అదేవిధంగా ఇలాంటి ఎన్నో రకాల క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వా సుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నందున పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలను ఉపయోగించు కోగలరని ఎమ్మెల్యే విజయరమణ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# “పోలీసు అధికారులను సన్మానించిన సర్పంచులు!

సదాశివనగర్, డిసెంబర్27(తెలంగాణ పత్రిక):

సదాశివ నగర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులు శనివారం సదాశివనగర్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,ఎస్సై పుష్పరాజ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సేవ చేసే అదృష్టం మీకు కల్పించారని తెలియజేశారు.సదాశివనగర్ గ్రామ సర్పంచ్ వంకాయల శిరీష-రవి,పద్మాజీవాడి సర్పంచ్ లోకోటి సుబ్బారావు,లింగంపల్లి సర్పంచ్ టేక్రియాల లావణ్య -రమేష్,కల్వరాల్ సర్పంచ్ క్యామ నరేందర్ పోలీసు అధికారులను కలసి వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి,మండల ప్రధాని కార్యదర్శి అమృత భూంరావు పాల్గొన్నారు.




# చలో రంగారెడ్డి కలెక్టరేట్‌కు శేరిలింగంపల్లి జర్నలిస్టుల భారీ ర్యాలీ..




శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 27,(తెలంగాణ పత్రిక)

జర్నలిస్టుల అక్రిడేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నం.252ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యూజేటీయుజే) ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జర్నలిస్టులు శనివారం భారీగా చలో రంగారెడ్డి కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సమావేశమైన జర్నలిస్టులు, కొంగరకలాన్‌లోని కలెక్టరేట్ కు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ తదితరులు మాట్లాడుతూ, అక్రిడేషన్ల పేరుతో జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. లోపభూయిష్టమైన జీఓ 252ను ఉపసంహరించి, గత ప్రభుత్వం అమలు చేసిన జీఓ 239ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మరో ఉద్యమానికి సిద్ధమని జర్నలిస్టులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ‘పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాను‘



సదాశివనగర్, డిసెంబర్27(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం జిల్లా పరిషత్తు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బొంబాయిలో స్థిరపడిన షేర్ల విజయ్ మరియు కుటుంబ సభ్యులు(కల్వరాల్ వాస్తవ్యులు) పాఠశాలకు విచ్చేసి పాఠశాల యొక్క అభివృద్ధిని,ప్రగతి ని చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తమ వంతు సహాయంగా పాఠశాలకు చెస్ క్రీడా సామాగ్రిని అందజేశారు.భవిష్యత్తులో పాఠశాలకు ఎటువంటి సహాయ సహకారాలను అందించడానికి అయినా తాము ముందు ఉంటామని తెలియ జేసారు. పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాన ఉపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు అందరూ కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది అన్నారు.కల్వరాల్ గ్రామస్తులు ఎక్కడ ఉన్నా పాఠశాల అభివృద్ధిలో వారు తోడ్పాటు అందిస్తూ ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయం అని తెలియజేస్తూ షేర్ల విజయ్ సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్యామ నరేందర్,ఉపసర్పంచ్ కుంట గంగారెడ్డి,వీడీసీ అధ్యక్షులు జెకె రాజిరెడ్డి,కోశాధికారి గుర్రపు రాజులు,కుంట పెద్ద రాజు రెడ్డి,నోముల రూపేందర్ రెడ్డి తదితరులు అభినందించడం జరిగింది.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన శాస్త్రవేత్త: పైడి ఎలారెడ్డి



సదాశివనగర్, డిసెంబర్27(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంలోని అపురూప అయ్యప్ప ఆలయం సమీపంలో వద్ద ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శాస్త్రవేత్త పైడి ఎలారెడ్డి ప్రారంభించారు. భక్తులను దృష్టిలో ఉంచుకొని రూ.6 లక్షలు వెచ్చించి ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జాతీయ రహదారి ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు.పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లాలో వివిధ గ్రామాల్లో సుమారుగా 200 వాటర్ ప్లాటులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో గుడికి అవసరమైన నిధులను అందించడం జరుగుతుందని కొనియాడారు.రాబోయే రోజుల్లో తమ చారిటబుల్ ట్రస్ట్ మరింత సేవలు విస్తృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కుంట రాంరెడ్డి,అయ్యప్ప దీక్ష దారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానంలో డాక్టర్ బాలు సేవలు అభినందనీయం

**- వాగ్దేవి డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం**



కామారెడ్డి, డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హనుమకొండ లో నిర్వహించిన కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం, సమన్వయకర్త నారాయణలు సన్మానించడం జరిగింది. వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,18 సంవత్సరాల నుండి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం,రక్తదాన శిబిరాల నిర్వహణ,యువతకు రక్తదానం పై అవగాహన సదస్సులు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించిన మొదటి వ్యక్తిగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం అభినందనీయమని అన్నారు. సేవలకు గుర్తింపును ఇచ్చినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శకావత్, అశోక్, సంతోష్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కామారెడ్డి, డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన అల్వాల శ్రీనివాస్ శనివారం రోజున మరణించగా రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సంజీవరెడ్డికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్న గారి నాగరాజ్ గౌడ్ కుటుంబపరిస్థితి తెల్పగా 5,000 రూపాయలు నగదు ఆర్థిక సహాయం పంపించారని అట్టి నగదును కుటుంబ సభ్యులకు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో గజెల్లి నర్సింలు, రంగు శ్రీనివాస్, సహదేవ్, దేవదాస్, మహిపాల్ రెడ్డి, బాల్ చంద్, రాజిరెడ్డి స్వామి, చంద్రం, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షున్ని సన్మానించిన మాజీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్



కామారెడ్డి ,డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమకమైన ఎలే మల్లికార్జున్ కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాయానికి విచ్చేసిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా ప్రభుత్వ సలహాదారుల సోదరులు మొహమ్మద్ నయీం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పంచాయతీరాజ్ అభియాన్ సుభాష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, జిల్లా యన్ స్ యఐ అధ్యక్షులు సందీప్ , మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రజగౌడ్, సాయి పటేల్, యన్ ఆర్ ఐ భాస్కర్ రెడ్డి మరియూ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్ ,రవీందర్ గౌడ్, జమీల్, అరేపల్లి సర్పంచ్ భూమయ్య, వలపి శట్టి భాస్కర్ ,యునూస్, సత్యం, జమీల్, కైఫ్, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం చదరంగం ప్రపంచానికి అందించిన కానుక కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)






కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చెస్ నెట్వర్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాల్ , జిల్లా విద్య అధికారి ఎస్ రాజు, ప్రవాస భారతీయుడు రాజారెడ్డి ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాల ని విద్యార్థులకు చెస్ బోర్డుల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెస్ నెట్వర్క్ ప్రతినిధుల కు కృతజ్ఞతలు తెలిపారు, భారతదేశం చదరంగం ప్రపంచానికి అందించిన కానుకని, దీని ద్వారా విద్యార్థులలో మేధా సామర్థ్యాలు బలపడతాయని, ఏకాగ్రత, క్రమశిక్షణ, నైపుణ్యాలు అలవాడ తాయన్నారు. భారతదేశానికి చెందిన ప్రముఖ చెస్ క్రీడాకారులైన విశ్వనాథ ఆనంద్, కోనేరు హంపి, గుకేష్, అర్జున్ఇరిగేశి, ఆదర్శంగా తీసుకొని మరింత ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రవాస భారతీయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ తాను మాతృభూమికి సేవ చేయడం తన అదృష్టం అన్నారు. తాను ఈ ప్రాంతానికి చెందిన వాడిని గ్రామీణ ప్రాంత విద్యార్థులు,ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రపంచంలో అత్యంత ఉన్నత స్థాయిలోకి ఎదిగారని తాను ప్రస్తుతం అమెరికాలో సియారా అట్లాంట కంపెనీ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నానని, భారతదేశంలోని యువతకు, విద్యార్థుల కోసం విద్యా నైపుణ్యాలు, వ్యవసాయం, ఉద్యోగ కల్పన, పరిశోధన రంగాలలో తన వంతు సహకారాన్ని కే హబ్ ద్వారా అందిస్తున్నానన్నారు. రానున్న రోజులలో కామారెడ్డి జిల్లాకు సైన్స్ హబ్ స్థాపించి మరింత ముందుకు వెళ్తామన్నారు. డీఈఓ ఎస్ రాజు మాట్లాడుతూ చెస్ బోర్డులను అధ్యాపకులు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. చెస్ నెట్వర్క్ ముఖ్య కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ చెస్ ద్వారా జీవన నైపుణ్యాలు, వ్యక్తిగత వికాసం పెరుగుతుందని,రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం చెస్ ట్రైనింగ్, మరియు టోర్నమెంట్లు నిర్వహించి చెస్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. డీఎస్ఓ సిద్ధిరామిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధికి చెస్ ఎంతగా ఉపయోగపడుతుందని, కామారెడ్డి జిల్లా పరిశోధనలను, నూతన ఆవిష్కరణలకు సహకారం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి నితిన్ దేశాయ్, ఈసీఈబి చైర్మన్ ఎన్ లింగం,సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్, అంతర్జాతీయ చెస్ కోచ్ కంది రవి, నిజామాబాద్ జిల్లా చెస్ ప్రతినిధి వాసు గౌడ్, జిల్లా ప్రతినిధులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మా రెడ్డి మోహన్ రెడ్డి, రాజారెడ్డి, డాక్టర్ నారాయణ గుప్తా, చెస్ క్లబ్ సౌత్ క్యాంపస్ విద్యార్థులు, మండలంలోని వివిధ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సి.ఎం.ఆర్.ఎఫ్ ఒక ఊరట

**- పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల అధునాతన వైద్య సేవలు**
**- పేదలకు మెరుగైన వైద్యసేవలు.**
**- ప్రభుత్వ దవాఖాన 50 పడకల నుండి 100 పడకలకు పెంపు.**
**- పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**
**- నియోజకవర్గ ప్రజల కోసం నిరంతం పని చేస్తున్నాం.**
**- ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం.**
**- ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి.**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 245 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 1,07,57,750/- (ఒక కోటి ఏడు లక్షల యాభై ఏడూ వేల ఏడువందల యాభై రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఊరట కలుగుతుందని అన్నారు. పేదల కోసం కడుపునిండా భోజనం చెయ్యాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. అలాగే తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారన్నారు.రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు అలాగే గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ.12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి

**- కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన**
**- అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**

కామారెడ్డి, డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





ఆశ వర్కర్ల పెండింగ్ బిల్లులు లెప్రసీస్ పల్స్ పోలియో ఎన్నికల డ్యూటీ బిల్లులు వెంటనే చెల్లించాలని వేధింపుల ఆపాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు అనంతరం అదనపు కలెక్టర్ విక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందూరి చంద్రశేఖర్ ముదం అరుణ్ లుమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు ప్రభుత్వం అన్ని రకాల పనులు చెబుతూ వాళ్లకి డబ్బులు ఇవ్వడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. వెంటనే లెప్రసీ పల్స్ పోలియో ఎన్నికల డ్యూటీల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని , వైద్యశాఖ అధికారులు ఆశ వర్కర్లపై వేధింపులు ఆపాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. అంతకుముందు సిఐటియు నాయకులు కలెక్టరేట్ ముందున్న భారీ కేట్లను తొలగించి గేటు ముందు బైఠాయించారు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడంతో పోలీసులు అధికారులతో మాట్లాడి ధర్నాని విరమింప చేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొత్త నరసింహులు, రాజశ్రీ , మమత, సంగీత, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గ భవాని దర్శనం



పాపన్నపేట డిసెంబర్ 27తెలంగాణా న్యూస్:-

ఈరోజు స్టేట్ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారు, మరియు కమిషన్ మెంబర్లు మనోజ్, రాజ్ కుమార్, జన్న రెడ్డి, మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి గారు ఘనంగా శాలువా తో సత్కరించారు మరియు వీరి వెంట నర్సాపూర్ RDO మైపాల్ రెడ్డి గారు, పాపన్నపేట్ MRO సతీష్ గారు, మరియు పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది మరియు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాట్మన్ టోర్నమెంట్ ప్రారంభం

తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాట్మన్ టోర్నమెంట్ శనివారం ఘనం గా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి వై ఎస్ ఓ శ్రీ సునీల్ రెడ్డి , ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మన్ అసోసియేషన్ అధ్యక్షులు వేజల్ల సురేష్ , తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ , బాల్ బ్యాట్మన్ మాజీ ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ విజయ ప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు. తెలుగు రెండు రాష్ట్రాల నుండి 24 టీములు మరియు 40 మంది జాతీయ సాయి క్రీడాకారులు అలాగే స్టార్ ఆఫ్ ఇండియాలు పాల్గొన్నారు. టోర్నమెంట్ అత్యంత రమణియంగా జరిగింది. సుమారు రెండు వందల మంది క్రీడాకారులు చుట్టుపక్కల జిల్లాల నుండి క్రీడాభిమానులు వందల సంఖ్యలో హాజరయ్యారు. ఫెడ్లైట్‌లో కూడా మ్యాచెస్ జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి, కో కన్వీనర్ టి రామచంద్రరాజు, ఆర్గనైజర్ పులి మధు, విజయ్ కుమార్, ఎర్రగట్టు స్వామి , పని భూషణ్ చారి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు నిబంధనలు ఉల్లంఘించకుండా శాంతియుతంగా జరుపుకోవాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మెదక్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- సీసీ కెమెరాలతో చట్ట వ్యతిరేక చర్యలపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,27 (తెలంగాణ పత్రిక):



నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని, పిల్లలుపెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని ఎస్పీ తెలిపారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సీసీ కెమెరాల ద్వారా గుర్తించి సంబంధితుల పై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డిసెంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్‌గా వేడుకలు నిర్వహించేందుకు పోలీసు అనుమతి లేదని, టపాసులు మరియు డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లకు మద్యం విక్రయించడం నేరమని హెచ్చరించారు. రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం, ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలు పగలగొట్టడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే మూసివేయాలని, బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమం నిర్వహించినా ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఆన్లైన్‌లో అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని ప్రజలను కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసు అధికారులను లేదా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించిన

- సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,27 (తెలంగాణ పత్రిక):



భారత రాజ్యాంగం సర్పంచులకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకునే విధంగా సర్పంచుల ఫోరం పనిచేస్తుందని వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగా కృష్ణ సూచించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచుల పని చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామ అభివృద్ధికివినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీలకతీతంగా తనను సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా అనుకున్నందుకు సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ ఉపాధ్యక్షులు రంగారెడ్డి మెదక్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు కోదండ కృష్ణ గౌడ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్ మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ శంకర్ రెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంపుల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందుతుంది : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేట ఆర్ సి, డిసెంబర్ 27, తెలంగాణ పత్రిక.




నేషనల్ సర్వీస్ స్కీం ఎన్ ఎస్ ఎస్ క్యాంపుల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత మరింత గా పెంపొందుతుందని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. అశ్వారావు పేట మండలంలోని పాతనారం వారి గూడెం గ్రామంలో అశ్వారావుపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వింటర్ క్యాంపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, సామాజిక అవగాహన వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకుంటే వారు మంచి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇటువంటి ఎన్ ఎస్ ఎస్ క్యాంపులు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేకూరుస్తాయని ప్రశంసించారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా స్వీకరించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, పాతనారంవారిగూడెం సర్పంచ్ మునుగొండ నాగమణి, జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్,సైబర్ సెక్యూరిటీ అంశాల పై అవగాహన కార్యక్రమం జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్

భిక్కనూరు,డిసెంబర్ (27 తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ అంశాలపై క్రైమ్ ఇండియా వ్యవస్థాపకులు భిక్కనూరు వాస్తవ్యులు, జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు, అదేవిధంగా విద్యార్థిని విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రం,అంతరిక్ష విజ్ఞానం పై ఆసక్తిని పెంపొందించేందుకు త్వరలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి, ఎంపికైన విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్,ఆర్,ఎస్,సి) సందర్శనకు తీసుకెళ్తా అని తెలిపారు, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పట్ల అవగాహనతో పాటు భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టత కలుగుతుందని ఆయన పేర్కొన్నారు, ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు భవాని, ఉమా, శ్రీమతి, ప్రసన్న, నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, తమ్మల రాజు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంబారీపేటలో నూతన పాలకవర్గాన్ని సన్మానించిన మండల కాంగ్రెస్ కమిటీ



కామారెడ్డి ,డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబారిపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ అరుట్ల.కవిత అనిల్ , ఉపసర్పంచ్ రంగోల్. సత్య గౌడ్ , వార్డ్ మెంబర్లు నిమ్మ .లావణ్య, రంగోల్ .ఈశ్వర్ గౌడ్, నీల. దేవేందర్, బిళ్ళకుర్తి. నికిత, ఫిరంగి.అశోక్, బి. చంద్రారెడ్డి, నిమ్మ. అమర్ , బి. కవిత , డి .పూజిత , నిమ్మ. దేవవ్వ. గ్రామ పాలకవర్గాన్ని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనంతరెడ్డి మాజీ జెడ్పిటిసి తిరుమలగౌడ్ జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ బిక్నూరు మార్కెట్ కమిటీ ఎ ఏం సి డైరెక్టర్ గోపాల్ రెడ్డి మాజీ కో ఆప్షన్ మెంబెర్ షమ్మీ బాయ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి అబ్రబోయిన రాజుకలిసి అంబర్పేట గ్రామ పంచాయతీ నూతన పలకవర్గానికి సన్మానం చేయడం జరిగింది. శాలువతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పెద్దలకు నూతన పాలకవర్గం నుండి మరియు గ్రామ ప్రజల నుండి మరియు నా తరఫునుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామీణ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



కామారెడ్డి ,డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సర్పంచ్ ఐరన్ నరసయ్య. ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ తో పాటు 16 వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులను రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పిన్నం రామచంద్రం. పెరిక సంఘం కోశాధికారిగొర్ల ప్రభాకర్లు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు సభ్యుడు స్వామి. నేతుల బాలమణి సుధాకర్. పాలకుర్తి శేఖర్. కొండల్ రెడ్డి. నర్సింలు. శ్రీకాంత్. లతా సంతోష్. లతా రాజేందర్. రమ్య సుధాకర్. బీసు సతీష్. అమర్నాథ్. బత్తిని సునితా సిద్ధరాములు. నాగరపు కమల ఎల్లయ్య. కటిక శ్రీనివాస్. చంద్రకళ. తో పాటు పలువురు వార్డు సభ్యులను చాలా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో కొండ్ల గోపాల్. పిన్నెం నాగేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న అన్నను గొడ్డలితో నరికిన తమ్ముడు

- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏ, ఎస్పీ చైతన్య రెడ్డి

భిక్కనూరు ,డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని మోటాట్‌పల్లి గ్రామంలో శనివారం తెల్లవారు జామున జరిగిన సంఘటన, వివరాల్లోకి వెళ్ళితే గ్రామానికి చెందిన ఎర్ర రాజు (30) గత కొంతకాలం క్రితం తన చిన్నమ్మను తీసుకొని హైదరాబాద్‌కు వెళ్ళాడు, అప్పటి నుండి వావివరసలు లేకుండా చిన్నమ్మతో ఎలా సహజీవనం చేస్తున్నావని అన్న రాజుతో తన తమ్ముడు శివకుమార్ తరచూ గొడవ పడుతూ ఉండేవాడు, ఇందులో భాగంగానే ఇంటికి వచ్చిన అన్న రాజుతో తమ్ముడు శివకుమార్ శుక్రవారం అర్ధరాత్రి గొడవపడ్డాడు, ఈ తరుణంలో నిద్రపోతున్న అన్న రాజును ఇంట్లో ఉన్న గొడ్డలితో నరికి, ఆ తర్వాత బండరాయితో కొట్టి దారుణంగా హతమార్చాడు, ఈ విషయం తెలుసుకున్న భిక్కనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు, దోమకొండ ఎస్సై ప్రభాకర్, బిబిపేట ఎస్సై విజయ్ లు ఘటన స్థలానికి చేరుకొని, విచారణ చేపట్టిన అనంతరం నిందితుడు శివకుమార్ ను అదుపులోకి తీసుకున్నారు, అనంతరం సంఘటన స్థలాన్ని ఏఎస్పి చైతన్య రెడ్డి పరిశీలించారు, గ్రామంలో జరిగిన మర్డర్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు, ఈ దారుణ హత్యతో గ్రామస్తులు భయందోళనకు గురయ్యారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి ఎంపిక.

- అభినందనలు తెలిపిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం.

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27.



కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యోగేశ్వర్ సింగ్ ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలో అండర్ 14 ఖో ఖో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల పిఈటి పత్తి సాయికుమార్ తెలిపారు. డిసెంబర్ నెల31న వికారాబాద్ జిల్లాలో జరుగు తున్న అండర్ 14 ఖోఖో రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో యోగేశ్వర్ సింగ్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థి యోగేశ్వర్ సింగ్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ కాలిక్ వార్డెన్ ఆయాజ్ పీఈటి పత్తి సాయికుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్న సర్పంచులు కొర్ర రవి నాయక్.

- పుప్పాల చిన్న గంగారం.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి దేవుని గుట్ట తండా బస్వాపూర్ గ్రామాల్లో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జీవాలకు నట్టల నివారణ మందులను సర్పంచుల చేతుల మీదుగా మూడు గ్రామాలలో పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని జీవాలకు ఉచితంగా నటుల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ పుప్పల చిన్న గంగారం దేవుని గుట్ట సర్పంచ్ కోర్ర రవి నాయక్ ఉపసర్పంచ్ గూగులోత్ లక్ష్మణ్ కొత్తపల్లి వార్డు మెంబర్ పుప్పల వజంత బస్వాపూర్ సర్పంచ్ పుట్ట శ్రీధర్ వార్డ్ మెంబర్ పాషా పశు వైద్య సిబ్బంది మంజుల సుధీర్ గోపాలమిత్ర రాములు అటెండర్ సతీష్ జీవాల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో నూతన పంచాయతీ పాలకవర్గానికి సన్మానాల జోర్



కామారెడ్డి ,డిసెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి సర్పంచ్ ఐరన్ ఈ నర్సయ్య ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ 16 మంది వార్డు సభ్యులకు ఎన్నికైన నా రోజు నుండి ప్రతిరోజు నాలుగైదు సన్మానాలతో ఊపిరి స్వల్పకుండా కార్యవర్గం హడావిడిలో ఉంటున్నారు. అదేవిధంగా శనివారం ఆమ్లాలపల్లి హనుమాన్ ఆలయం కమిటీ ప్రతినిధులు నూతన పంచాయతీ పాలకవర్గ సభ్యులను కమిటీ ప్రతినిధులు ఘనంగా సాల్వాలతో సన్మానించారు. అలాగే స్థానిక ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సంగం ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నూతన పాలకవర్గాన్ని ఘనంగా శాలువలతో సన్మానించారు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వారు పలకవర్గాన్ని సర్పంచ్లను కోరారు ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హనుమాన్ కమిటీ ఆలయ ప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలింపు రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

పాపన్నపేట డిసెంబర్ 27తెలంగాణా న్యూస్:-



పాపన్నపేట మండలంలోని ఎన్కేపల్లి గ్రామ శివారులో మంజీరా నది నుంచి శుక్రవారం రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ట్రాక్టర్ లను సీజ్ చేసి ట్రాక్టర్ల ఓనర్లు బద్రి అంజయ్య, సలీం పాషాల పై, ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ప్రజలు పోలీసుల కు సమాచారం అందించాలని సూచించారు.

## అమ్మవారి దగ్గర వేలం పాట

పాపన్నపేట డిసెంబర్ 27తెలంగాణా న్యూస్:-



ఈరోజు శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం నందు దేవస్థానం కార్యాలయంలో కార్యనిర్వాహణాధికారి గారు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుధాకర్ రెడ్డి గారు, ఆలయ ముఖ్య అర్చక రవికోటి శంకర్ శర్మ, దేవస్థానం సిబ్బంది, పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది మరియు టెండర్ దార్ల సమక్షంలో సీల్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది, 1.దేవస్థానం వద్ద కొబ్బరి కాయలు (1,10,30,000/-) 1కోటి 10లక్షల 30వేలకు దరంకర్ లింగాజీ మెదక్ గారు హక్కు పొంది ఉన్నారు 2.దేవస్థానం వద్ద అమ్మవారి ఒడిబియ్యం (91,00000/-) 91 లక్షలకు జనార్ధన్ రెడ్డి ఎల్లాపూర్ గారు హక్కు పొంది ఉన్నారు, మరియు మిగతా టెండర్లు 3.దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు సరైన వేలం పాట రానందున వాయిదా వేయడం జరిగింది, 4. జాతరలో ఎంటర్టైన్మెంట్ అండ్ ఎగ్జిబిషన్ నిర్వహించుకునే హక్కు వేలం పాటలో ఎవరు పాల్గొనందున వేళమును వాయిదా వేయడం జరిగింది.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

- అధికారులకు సూచించిన కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):

వీధి కుక్కల నియంత్రణ మరియు వాటి షెల్టర్ హోమ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పోలీస్, గ్రామపంచాయతీ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్య, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ అధికారులతో జిల్లాలో కుక్కల నియంత్రణపై జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కుక్కల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తుగా మున్సిపల్ ప్రాంతాలు మరియు గ్రామపంచాయతీ ప్రాంతాలలో



బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ మరియు ప్రైవేటు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార సంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, జాతీయ రహదారి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల వెంట గల కుక్కల వివరాలను సేకరించాలని అన్నారు. అలాగే జిల్లాలోని మున్సిపాలిటీలలో మరియు ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున గ్రామీణ ప్రాంతాలలో కుక్కల షెల్టర్ హోమ్ ను నిర్మించి ఆయా ప్రాంతాలలో గల కుక్కలను షెల్టర్ హోమ్ కు తరలించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి షెల్టర్ హోమ్ లోనే వాటిని ఉంచాలని అన్నారు. తద్వారా రహదారుల వెంబడి జరిగే ప్రమాదాలు, మరియు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కుక్క కాట్ల నుండి ప్రజలను రక్షించడానికి వీలవుతుందని వెంటనే కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి కొండల్ రెడ్డి, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, డిపిఓ రవీందర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నరసయ్య, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంనగర్ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):

చిన్నకోడూర్ మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం ఆకస్మిక పర్యటన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఇబ్రహీం నగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. పలువురు ఉపాధ్యాయులు సెలవుల్లో ఉన్నారని తెలపగా ఆన్లైన్ పోర్టల్ లో సెలవు అనుమతి ప్రక్రియను తనికి చేశారు. పాఠశాల వాతావరణం చాలా బాగుందని విద్యార్థుల విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఎక్కువ మొత్తంలో అడ్మిషన్లు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. ఆహారం ఎలా ఉంది? కూర ఏం చేశారు? రుచిగా ఉందా అని అడగ్గా పాలకూర పప్పు సాంబారు రుచిగా ఉందని విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. వంట సిబ్బందితో మాట్లాడుతూ రోజు మెనూ ప్రకారం, రుచికరంగా వండాలని ఆదేశించారు. కిచెన్ గార్డెన్ ను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. మునగ మొక్కలు నాటాలని పప్పు ఇతరత్ర కూరగాయలలో మునగాకు వెయ్యాలని తెలిపారు. గ్రామంలోని తెలంగాణ మెడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో కిచెన్, గార్డెన్ ను పరిశీలిస్తూ పలు సూచనలు



చేశారు. పిల్లలకు చదువు, మధ్యాహ్న భోజనం, ఇతరత్ర సదుపాయాలు గూర్చి ఆరా తీశారు. రోజు ఒక గంట ఫిజికల్ యాక్టివిటీ చేయించాలనీ సాయంత్రం యోగా, ద్యానం చేయించాలని తెలిపారు. ఆటలు, యోగ, కరాటే ఏదో ఒకటి చేస్తే పిల్లలు శారీరకంగా శ్రమ వల్ల మానసికంగా దృఢంగా ఉంటారని ఉపాధ్యాయులకు తెలిపారు. 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ... మీరు జీవితంలో ఏదైనా సాధించాలంటే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని, లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో మీలో మీరు ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు . విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా ఎంతో వైవిద్యం ఉంటుంది. ఏ ఒక్కరి ఇతరులతో పోల్చుకోకూడదు. మనం ఎంచుకున్న లక్ష్యం కోసం నిరంతరం శ్రమించాలి... మీకు క్రమశిక్షణ తప్పనిసరి క్రమశిక్షణ అనేది పాసిటివ్ ఆటిట్యూడ్ ను డెవలప్ చేస్తుంది. కటినా సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టుకుని నాకు ఎందుకు రాదు? అనే మీలో మీరు మీ మదిలో ప్రశ్న వేసుకోవాలని తెలిపారు. గడిచిన కాలం మళ్ళీ రాదని 10 వ తరగని అనేది కెరియర్ కి ఒక బేస్మెంట్ లాంటిదనీ తెలుసుకోవాలి. ఏదైనా ప్రతిదీ ప్రాక్టీస్ చేస్తే ఏదైనా సాధించవచ్చు. చదువు పట్ల



ఏకాగ్రత పెంచుకోవడానికి యోగ, ద్యానం, ఆటలు ఆడడం వల్ల మనలో ఉన్న శక్తిని పెంచుతుందని, రాత్రి నిద్రపోయేముందు 5, 10 నిమిషాలు మన లక్ష్యం గూర్చి ఆలోచించాలని, ముక్యంగా మీ మనస్సు సామాజిక మాధ్యమాలు ఇతరత్ర చెడు అలవాట్ల వైపు మల్లకుండ మనస్సును అధీనంలో ఉంచుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. సిబ్బంది సెలవుల్లో మరియు డిప్యుటేషన్ లో ఉంటే తప్పనిసరిగా ఆసుపత్రిలో లెటర్ పెట్టాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడం కోసం చురుకుగా వ్యవహరించాలని మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది నీ ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం లో తుంగ చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.

## డబుల్ బెడ్ రూంలలో మౌలిక సదుపాయాల గురించి కలెక్టర్‌కు వినతి పత్రం

- వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 27

జగిత్యాల పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తి అయినా, మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో చేయక పోవడంతో డబుల్ బెడ్రుం పొందిన లబ్దిదారులు ఇండ్లలోకి వెళ్ళలేకపోయారు.డిసెంబర్ 31 వరకు ప్రతి ఒక్క లబ్దిదారుడు డబుల్ బెడ్రూం ఇండ్లలో ఉండాలని అధికారులు తెలియచేసారని అన్నారు.కాని చాల మంది గృహ ప్రవేశం చేసుకోలేదు.ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల,మంచిరోజు చూసుకొని గృహప్రవేశం,పాలు పొంగించుకొని స్తోమత కు తగ్గట్టు గృహప్రవేశం చేస్తారు.ఫిబ్రవరి వరకు మంచి రోజులు లేవు కావున, మరొక అవకాశం ఇచ్చినట్లయితే వారు చేసుకునే పనులు కరెంటు మీటరు ఏర్పాటు చేసుకోవటం, మీగతా చిన్ని చిన్న పనులు చేసుకునే అవకాశం ఉంటుంది. కావున మానవతా దృక్పదంతో ఆలోచించి డిసెంబరు 31 చివరి తేది కాకుండా ఫిబ్రవరి నెలాఖరు వరకు అవకాశం కల్పించాలని లబ్దిదారుల అందరి పక్షాన విజ్ఞప్తి చేశారు.కొంత మంది డబుల్ బెడ్రుం లలోకి షిఫ్ట్ అయిన తిరిగి మళ్ళీ జగిత్యాలకు వచ్చి కిరాయికి ఉంటున్నారు.కారణం రవాణా సదుపాయం,బస్సు అందుబాటులో లేక పోవడం తో ఆటో కిరాయి, పిల్లలను స్కూలు పంపించ లేక పోవడం లాంటి సమస్యల దృష్ట్యా ఈ రవాణా ఖర్చుతో అధిక భారం కావడం వలన మళ్ళీ జగిత్యాలకు వస్తున్నారు.కావున వెంటనే బస్సు సౌకర్యం కల్పిస్తే కొంత మంది అక్కడ నివాసము ఉండే అవకాశం ఉంటుంది.కావున ఆర్టీసీ



మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని లబ్దిదారుల పక్షాన జిల్లా కలెక్టరు కి మాజీ కౌన్సిలర్ హానుమండ్ల జయశ్రీ వినతి పత్రం ఇచ్చారు.

# తెలుగు సంస్కృతికి ప్రతీకగా సంక్రాంతి సంబరాలు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజా నవీన్

కూకట్‌పల్లి డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)



తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాజా నవీన్ అన్నారు. తెలుగు సంస్కృతికి చాలా విశిష్టత ఉందని, ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు మన సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి వేడుకలు జరుపు కోవాలన్నారు. సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలతోపాటు కోడిపందాల తో తెలుగు లోగిళ్లలో సందడి నెలకొంటుందని తెలిపారు. రాబోయే సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని తీసుకురావాలని నవీన్ ఆకాంక్షించారు.

# వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించిన

-సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,27 (తెలంగాణ పత్రిక):

భారత రాజ్యాంగం సర్పంచులకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకునే విధంగా సర్పంచుల ఫోరం పనిచేస్తుందని వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగా కృష్ణ సూచించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మీడియా



సమావేశంనిర్వహించారు గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచుల పని చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామ అభివృద్ధికివినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీలకతీతంగా తనను సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా అనుకున్నందుకు సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ ఉపాధ్యక్షులు రంగారెడ్డి మెదక్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు కోదండ కృష్ణ గౌడ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్ మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ శంకర్ రెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజుపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో సహకరిస్తా

-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని రాజుపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా వంతుగా సహకారం అందిస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు శనివారం రోజున నూతనంగా ఎన్నిక కాబడ్డ రాజుపేట గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సర్పంచు శిరీష నరేష్, ఉపసర్పంచ్ బండి రాజశేఖర్, వార్డు సభ్యులు గొల్ల నవనీత నరేష్, పెద్ది లక్ష్మణ్, ముడికే దేవవ్వ, దిడ్డి సింధుజ నవీన్, ముడికే సురేష్, ముడికే ప్రసాద్, అల్లే రాజహంస



సత్యం లను శాలువాలతో పర్శ హన్మాండ్లు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాజుపేట గ్రామంతో తనకు విడదీయలేని బంధం ఉన్నదని ఈ గ్రామ ప్రజల సహకారం ఎప్పుడు మర్చిపోలేదని అన్నారు గెలిచిన పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి మంచి చెడు చూసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పాలకవర్గానికి పర్శ హన్మాండ్లు సూచించారు మండలంలోని అత్యంత యువ గ్రామపంచాయతీ పాలకవర్గం గా రాజుపేటకు ప్రత్యేక దక్కుతుందన్నారు రాజుపేట నూతన పాలకవర్గం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి నిధులు, ప్రత్యేక నిధులు మంజూర ఆయనకు చొరవ చూపుతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డి కిష్టయ్య అల్లే రాజయ్య గటి కే శ్రీనివాస్ బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు: మంత్రి పొంగులేటి

– డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం.... మరో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

నేలకొండపల్లి : "గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.

**విద్యుత్ వెలుగులు.. కొత్త సబ్ స్టేషన్లు**

కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.

**ఏప్రిల్ లో రెండో విడత**





సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. "వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.నిరంతరాయంగా సంక్షేమ పథకాలు మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నారక్కపేట గ్రామ మాజీ ఎంపీటీసీ గుండాల రాజకోమురయ్య

-ఎంపీటీసీ తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక.

-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలంలోని పార్టీ కార్యాలయంలో నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ గుండాల రాజకోమురయ్య తో పాటు ఆడుప సాంబమూర్తి, మాటికి గోపాల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మార్పు మొదలైంది, కాంగ్రెస్



పార్టీ నాయకుల మోసాలను,అబద్ధపు హామీలను ప్రజలు గమనిస్తున్నారు.రెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యే గ్రామాలలో,తండాల్లో తట్టదు మట్టిపోయలేదు,గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసినారు..స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీనీ ఆదరించి మంచి మెజారిటీతో ఆశీర్వదించారూ.. రెండు సంవత్సరాలలో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రైతులను,మహిళలను,వృద్ధులను,యువకులను,విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,పాక్స్ ఛైర్మెన్,మాజీ ఎంపీపీ,మండల నాయకులు,క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జినుకల సుదర్శన్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ, ముదిరాజ్ సంఘాల నాయకులు

-పూలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రామారం గ్రామంలో బీసీ సంఘం మండల నాయకులు జినుకల విజయ్ ముదిరాజ్ తండ్రి ముదిరాజ్ సంఘం నాయకులు జినుకల సుదర్శన్ ముదిరాజ్ దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని సుదర్శన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కోల బాబు ముదిరాజ్ , జినుకల కొమ్మాలు ముదిరాజ్, బీసీ సంఘం జిల్లా నాయకులు పులి విక్రమ్ ముదిరాజ్, భూసాని రమేష్ ముదిరాజ్, పెద్దమ్మల శ్రీనివాస్ ముదిరాజ్, జినుకల విక్రమ్ ముదిరాజ్, బీసీ సంఘం నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, జినుకల సంపత్ ముదిరాజ్, చెన్నారావుపేట గ్రామ నాయకులు హంస నరేష్ ముదిరాజ్, బీసీ యూత్ నాయకులు పులి హర్షవర్ధన్ రాణా, అల్లి సాత్విక్



ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మహాకాళి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

-గంభీరావుపేట రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన శ్రీ మహాకాళి ఆలయ ప్రథమ వార్షిక ఉత్సవాలలో భాగంగా శనివారం ఇంటింటి నుండి మహాకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు అనంతరం నిర్వహించిన అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సేవ సంక్షేమ సంఘం కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గామాత ఎల్లమ్మ తల్లి ఆలయాలకు శంకుస్థాపన చేసిన పెద్ద తండా సర్పంచ్



దేవరుప్పుల, డిసెంబరు 27 (తెలంగాణ పత్రిక):

మండలంలోని పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలోని దోనబండ తండా పెద్ద తండా గ్రామాలలో దుర్గామాత, ఎల్లమ్మ తల్లి ఆలయాలకు శనివారం గ్రామ సర్పంచ్ గుగులోతు రాధా కొక్యా నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రెండు తండాలలో వారు భూమి పూజ చేశారు. ఎన్నికల ముందు తనను సర్పంచ్ గా గెలిపిస్తే రెండు తండాలకు ఆలయాలను తన సొంత ఖర్చులతో నిర్మించి ఇస్తానని రాధా కోక్యనాయక్ ఇచ్చిన హామీల మేరకు అట్టి ఆలయాలకు నేడు భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ ఈ సందర్భంగా రాధా కోక్య మాట్లాడుతూ ఎన్నికల్లో తనను గెలిపిస్తే తండాలకు ఆలయాలు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చానని, అట్టి హామీని నెరవేర్చుతున్నానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుగులోతు ఆశాజ్యోతి, బి ఆర్ ఎస్ నాయకులు చంద్ర భాను, పవన్, చిన్న, రాంసింగ్, రవి చందర్, రాజు, సురేష్, సందీప్, ఆలయ పూజారి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు



నర్సంపేట డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక

దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డిఓ ఉమరానికి వినతి పత్రం అందజేశారు.... ఈ సందర్భంగా ఇమ్మడి బాబు మాట్లాడుతూ 111 ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ఎన్టీఆర్ నగర్ గుడిసె వాసులు అనేకసార్లు దరఖాస్తులు చేస్తూ ప్రభుత్వ అధికారులైన ఎమ్మార్వో ఆర్డీవోల తో సర్వేలు చేయిస్తూ పోరాడుతున్న గుడిష వాసుల సంగతి అందరికీ తెలిసిందే. 20/12/2025 రోజున ఎన్టీఆర్ నగర్ లో పేదలు గుడిసెలను వేసుకుంటే వేల్పుల నిమిష వేల్పుల కన్నయ్య వారి అనుచరులు కలిసి గుడిసెలు కాల పెట్టిన విషయము ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు..... ఈ కార్యక్రమంలో డిబిఆర్పి తెలంగాణ రాష్ట్ర మహిళ కన్వీనర్ యండి రజియా, వరంగల్ జిల్లా కన్వీనర్ ఎండి జాక్రిషన్, ఎండి ఆకుతోట విజయ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ముధోల్:27డిసెంబర్(తెలంగాణ పత్రిక)



గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కార్యకర్తలు సర్పంచులుగా పోటీ చేసి విజయాన్ని కైవసం చేసుకున్న బీజేపీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భైంసా పట్టణంలోని ఎస్ ఎస్ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం 11 గంటలకు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో గెలుపొందిన సర్పంచ్లు,ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులకు సన్మాన కార్యక్రమం చేపడతారన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయాలు కైవసం చేసుకునేందుకు దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# షార్ట్ సర్క్యూట్ తో బైక్ దగ్ధం



నల్లబెల్లి డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామంలో బొగ్గుల చిన్న కార్తీక్ జీవనోపాధి కోసం ఇటుక బట్టీల పని చేసుకుంటున్నాడు, అతని కుమారుడు ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, వేములవాడ జాతరకు గురువారం రోజు సాయంకాలం కిరాయికి వెళ్లినాడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిదగ్గర పెట్టిన మోటార్ సైకిల్ హోండా షైన్, ఇంట్లో ఉన్న వస్తువులు షార్ట్ సర్క్యూట్తో దగ్ధం కావడం జరిగింది. నష్టం జరిగినా ఆస్తివిలువ 80000 వరకు వుంటుంది. విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ భూక్యా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్, కందగట్ల దేవేందర్, గుగులోతు రాజు, అంగోత్ రాజు,మల్లయ్య తదితరులు వెళ్లి బాధితులను పరామర్శించడం జరిగింది.

# నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**- సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్**

ముధోల్,27డిసెంబర్(తెలంగాణ పత్రిక)



రానున్న వేసవి కాలం దృశ్య గ్రామంలో ఇంటింటికీ తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆష్ట సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్ తెలిపారు. శనివారం ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామాన్ని పంచాయతీ రాజ్ ఏఈఈ హరిచందన సందర్శించారు. గ్రామంలో పేరుకుపోయిన నీటి సమస్య, లీకేజీలు, వాటర్‌లో ప్రెజర్ ఏరియాలో వాల్స్ ను అమర్చారు. నీటి సమస్య గ్రామంలో లేకుండా పరిష్కరించడానికి దశలవారీగా కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఉప సర్పంచ్ సుర్గుల సావిత్ర కోటయ్య, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబారి భోజరెడ్డి ఎర్ర మల్లేష్,వార్డ్ సభ్యులు జ్యోతి దయాకర్, కనకపూర్ అనిల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



ముధోల్:27డిసెంబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో గురు స్వామి పోతన్న యాదవ్ ఇంట్లో అయ్యప్ప పడిపూజను శనివారం స్వాములు వైభవంగా నిర్వహించారు. ముందుగా గురుస్వాములు అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలు, నెయ్యి, వివిధ రకాల పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకించారు. దీంతో అయ్యప్ప స్వాములు ప్రత్యేక భక్తి గీ తాలను ఆలపిం చారు. ఈ పడిపూజ ఈ పడిపూజ కార్యక్ర మానికి మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రా మాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మహా పడిపూ జ కార్యక్రమానికి వచ్చిన స్వా ములందరికీ బిక్షాను ఏర్పాటు చేశారు. ఈ పడిపూజలో గురు స్వాములు అనిల్ యాదవ్, దప్పుగంగాధర్,వినయ్,భూషణ్, గంగా ప్రసాద్,సురేందర్ తోపాటు స్వాములు తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ కమిటీ ఏర్పాటు, ఫెడరేషన్ చైర్మన్ ల నియామకం సంగారెడ్డి ఎమ్మెల్యేకు వినతి పత్రం



సంగారెడ్డి డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ చైర్మన్గా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలని, అలాగే బీసీ ఫెడరేషన్ కులాల సమస్యలపై సలహాలు సూచనల కోసం నాలుగు నాన్ అఫీషియల్ సభ్యులను గుర్తించి, మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు బీసీ జేఏసీ నాయకులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ బోజి ఎమ్మెస్ నంబర్ 9 ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇలాంటి విషయాల్లో అందరూ జోక్యం చేసుకొని అందరు ముందుకు వచ్చి పని చేసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 11న తెలిపిందని అలాంటప్పుడు తెలివినప్పుడు కూడా వీరు చేయకుండా ఉండడం ఏమిటని ప్రశ్నించారు.

# శంషాబాద్ జోన్ కమిషనర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కార్మిక సంఘ నాయకులు

**-జిహెచ్ఎంసి లో విలీనమైన అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని వినతి పత్రం**

**-తెలంగాణ మున్సిపల్ సంగం (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్**

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడం జరిగింది.నూతనంగా జోనల్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అనేపు ప్రభు,



శంషాబాద్ మండల ఏఐటిసియు సీనియర్ నాయకులు నర్రాగిరి, ఏఐటియుసి సీనియర్ నాయకులు ఆర్ యాదగిరి, జోనల్ కమిషనర్ కే చంద్రకళకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు . జోనల్ కమిషనర్ కి కార్మికుల సమస్యల మీద వినతి పత్రం అందజేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటర్న్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన శంషాబాద్ జోన్ లో ఉన్నటువంటి ఆదిభట్ల, బడంగ్ పేట్, జల్ పల్లి, శంషాబాద్ సర్కిల్ లలో పనిచేస్తున్న కార్మికులందరికీ మున్సిపల్ వేతనాలు కాకుండా జిహెచ్ఎంసి పరిధిలో ఇస్తున్నటువంటి వేతనాలు అమలు చేయాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కమీషనర్ గారినీ కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా జిహెచ్ఎంసి మాదిరిగానే వేతనాలు అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు .

# బీజేపీ చేసిన పోరాటంతోనే బడంగ్పేట్ కార్పొరేషన్ ను శంషాబాద్ జోన్ లో కలిపారు

డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక.

తెలంగాణ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న పురపాలక సంఘాలను జిహెచ్ఎంసి లో విలీనంలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ లో విలీనానికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ చేసిన పోరాటంతోనే బడంగ్పేట్ కార్పొరేషన్ ను శంషాబాద్ జోన్ లోకి మార్చడం జరిగిందని బీజేపీ నాయకులు పెరమోని నరేష్ యాదవ్, గుర్జని గణేష్ గౌడ్, ఎండీ నయీమ్, (అడ్వొకెట్) , లు అన్నారు, శనివారం మామిడి పల్లి లోని బీజేపీ కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరఫున ప్రజాక్షేత్రంలో అలుపెరుగని పోరాటం చేసి కార్పొరేషన్ పరిధిలోని



మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం అందుకు పూర్తి మద్దతు తెలిపిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీల అసోసియేషన్ సంఘాలు అందెల శ్రీరాములు పిలుపుమేరకు పార్టీలకు అతీతంగా సంతకాల సేకరణతో స్ఫూర్తి కనబరిచిన మద్దతుదారులందరికీ కార్పొరేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. కార్పొరేషన్ ప్రజల ఆకాంక్ష మేరకు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ లో కలపడం జరిగిందని మన పోరాటం, మన విజయం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరంటూ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, భారతీయ జనతా పార్టీ నాయకుడు అందేల శ్రీరాములు యాదవ్ కు అభినందనలు తెలియజేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని: బహుజన జెఏసి డిమాండ్ నిరసన

తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం బ్యూరో

ఎస్సీ , ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిలు ఇవ్వటాన్ని ఉపసంహరించుకోవాలని , ఎస్సీ , ఎస్టీ చట్టం స్ఫూర్తిని కాపాడి , ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ( తెలంగాణ ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నినాదాలు చేస్తూ , ప్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గుంతేటి వీరభద్రం , అడ్వకేట్ నేరెళ్ల శ్రీనివాస్ , కో బి కన్వీనర్ నకరికంటే సంజీవరావు , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , అడ్వకేట్ షేక్. నజీమా లు మాట్లాడుతూ పై డిమాండ్లతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను



మళ్లించకుండా గూడే లను, తండాలను అభివృద్ధి చేయాలని , ఈ నిధులను సకాలంలో ఖర్చు పెట్టాలని , లేని పక్షంలో అభివృద్ధి కుంటు పడటమే కాకుండా మంజూరు చేసిన కొట్లాది రూపాయల నిధులు మరిగిపోతాయని అన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల అంబేద్కర్ భవనం శిథిలావస్థచేరుకుందని , దీనిని తొలగించి అధునాతన భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ , కమిటీ హాల్స్ నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అధికారుల ఉదాసీనత ,నిర్లక్ష్య వైఖరి మురళి , నకరికంటి సంజీవరావు కేసుల విషయంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అధికారులు వీటిపై దృష్టి పెట్టి , సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారానికి తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తల పెడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. త్వరితగతి గా కాలా పరిమితి దాటిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాసరి శ్రీను ( మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ), కామ ప్రభాకర్, పడిగ పల్లి నాగేశ్వరరావు, నారుమళ్ళ వెంకటేశ్వర్లు, వీరన్న నాయక్ ,శ్రీనివాస్ ,చింతల వెంకటేశ్వర్లు ,కుక్కల రాములు ,జి . అర్జునరావు ,నాగేందర్ కుమార్ ,జ్యోతి ,లక్ష్మి ,కృష్ణవేణి, స్పందన, శ్రీదేవి, షరీఫా, సరోజని, లత , సుధ , కోమలి, స్వాతి, తలారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా

సంగారెడ్డి డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల శనివారం ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లకు కనీసం 18, జీతాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సమర్పించారు పాల్గొన్నారు. సాయిలు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పొద్దున లేచి నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తారు కాబట్టి వారికి 18000 జీతం కనీసం ఇవ్వాలని లేనిచో మరి ఎక్కువ ధర్నాలు



చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి పిల్లలకు ప్రతి విద్యార్థికి అన్నింటిని చూసుకొని ఆశ వర్కర్లను మర్చిపోతే ప్రభుత్వం గవర్నమెంట్ కూలిపోతుందని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్క ఆశ వర్కర్ల జీతాలను పెంచి ఎన్నికల ముందు పెంచుతామని చెప్పి ఆశ చూపి ఆశను నిరాశ చేసే దిశలో వారు ధర్నాకు దిగారని ఆయన హెచ్చరించారు. లేనియెడల ప్రభుత్వాన్ని కూడా గర్జించేందుకు ఆశ వర్కర్లు ఉన్నారని ఇలాంటి అప్పుడు ఆశ వర్కర్ల జీతాలు పెంచడమే సమన్యాయమని ఆయన తెలిపారు.

# భాషవేన ఐలయ్య కుటుంబానికి రూ 5వేల ఆర్థిక సహాయం

**-మల్లన్న పల్లి సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి..**

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామం లో భాషవేన ఐలయ్య అనారోగ్యం తో మృతి చెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్.. ఉపసర్పంచ్, వార్డు మెంబర్లతో కలిసి మృతిని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. దహన సంస్కారలకు రూ. 5వేల సహాయం అందించారు. ఇటీవల గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామం లో అనివార్యకారణాల వల్ల ఎవ్వరైనా మృతి చెందితే తమ పాలకవర్గం తరుపున దహన సంస్కారాలకు తమ వంతుగా సహాయం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మండల రాజు, వార్డ్ మెంబర్లు మండల ప్రశాంత్,ముటిక జమున, కనావేన ఐలయ్య, మండల గగన, ఉమ్మెత్తుల లత, గాజుల సదయ్య, గాజుల సతీష్, మండల గట్టయ్య,పోతరవేని రవి, కాయిత కొమరయ్య,మాజీ సర్పంచ్ బొబ్బల విజయ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 252 జీవోను రద్దుచేసి, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలి

**-టియుడబ్ల్యూజే 143 హెచ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్**

**-రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు 8 నియోజకవర్గాల జర్నలిస్టుల ధర్నా**

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక ):- ప్రభుత్వం వెంటనే 252 జీవోను రద్దుచేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులను ఇచ్చేలా చూడాలని టీయూడబ్ల్యూజే 143 హెచ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ డిమాండ్ చేశారు.శనివారం టియుడబ్ల్యూజే(ఎ-143) జర్నలిస్టు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు జర్నలిస్టుతో కలిసి పూలమాలలు వేసి భారీ బైక్,కార్ ర్యాలీతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు వర్కింగ్ జర్నలిస్టులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తెచ్చిన 252 జీవో రద్దుచేసి,అర్హులందరికీ అక్రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించగా,రంగారెడ్డి జిల్లాలోని మిగతా 7 నియోజకవర్గాల అధ్యక్షులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలుపుతూ,ధర్నా చేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి యు డబ్ల్యూ జే 143 హెచ్ జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ.....తెలంగాణ ఏర్పడ్డాక గత ప్రభుత్వ హయాంలో పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో దాదాపు 23 వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని,వర్కింగ్ జర్నలిస్టులకు పూర్తి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జీవో ఉందన్నారు. పెద్ద,మధ్య,చిన్న తరహా పత్రికలన్నింటిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు,ఎలక్ట్రానిక్ మీడియా,కేబుల్ ఛానల్ లో



పనిచేస్తున్న జర్నలిస్టులకు సైతం ఈ జిఓతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని,నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డు రాకుండా నిబంధనలు పెట్టడం జరిగిందన్నారు.కొత్త 252 జిఓ తో దాదాపు 13వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ రాకుండా పోతాయని అన్నారు.తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు ఇక మొండిచెయే గతి అన్నారు.గత ప్రభుత్వంలో జీవో 239 ప్రకారం కేబుల్ ఛానల్ లోకి రాష్ట్ర స్థాయిలో 12 జిల్లా స్థాయిలో 4 అక్రిడేషన్లు ఇవ్వగా,ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష గట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం అమానుషమన్నారు.252 జిఓను రద్దుచేసి,వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ అధ్యక్షుడు సూరమోని సత్యనారాయణ మాట్లాడుతూ..... గత ప్రభుత్వం హయాంలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలోనే రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఉచిత ఇంటి స్థలాలు,ఆరోగ్యపరంగా హెల్త్ కార్డ్ ఇంకా అనేక రకాలుగా లబ్ధి చేకూరడం జరిగిందన్నారు.టియుడబ్ల్యూ జే 143హెచ్




యూనియన్ తోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు లబ్ధి పొందడం జరిగిందని,చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి సైతం అండగా ఉండి ఆర్థికంగా సహాయం చేయడం జరిగిందన్నారు.జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి,జర్నలిస్టులకు అన్ని రకాలుగా న్యాయం చేసే ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే 143 హెచ్ మాత్రమేనని ఆయన అన్నారు.ప్రభుత్వం 252 జీవోను సవరించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చేవరకు తమ యూనియన్ పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరికృష్ణ రెడ్డి,చెరుకూరి రాజు,చెరుకూరి మహేందర్,నియోజవర్గ నాయకులు,సీనియర్ జర్నలిస్టులు చీమల రామకృష్ణ యాదవ్,సూరమోని బాబు,రాపర్తి సంతోష్,నల్లోల్ల రవీందర్,రాఘవేందర్,హనుమంతు,సుదర్శన్,మొగిలి శ్రీనివాస్,నరేందర్ రెడ్డి,పసునూరి వెంకటేష్,చెరుకూరి మల్లేష్,సురేష్,దశరథ,చెనమోని గోపాల్,భూచక్రం గౌడ్,మహేష్ చారి,గోవర్ధన్,బుగ్గ రాములు,రామ్ చందర్,నరేందర్,యాదగిరి,నల్లోల్ల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరా ప్రారంభించి అధికారులతో సమీక్ష నిర్వహించిన సర్పంచ్

ఇల్లంతకుంట డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక

పొత్తూరు గ్రామం 3వ వార్డు సభ్యులు తోడేటి సతీష్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాను సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ త్వరలోనే గ్రామంలోని ముఖ్య ప్రాంతాల్లో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పోలీస్ వి.పి.ఓ కొమురయ్య పాల్గొని సీసీ కెమెరా ఏర్పాటు చేసిన సతీష్‌ను అభినందించారు.అనంతరం గ్రామానికి సంబంధించిన అంశాలపై అన్ని శాఖల అధికారులతో సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులే ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలి అని సూచించారు. పేద రైతులకు ఇనాములో పట్టాల అంశాలను త్వరగా పరిష్కరించాలని, అవసరమైతే ప్రత్యేక రెవెన్యూ సదస్సు నిర్వహించాలని కోరారు. పోలీస్ శాఖ యువతకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంతో పాటు సీసీ



కెమెరాల మానిటరింగ్, చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ రైతులకు యూరియా, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్, కౌలు రైతులకు సహాయం చేయాలని తెలిపారు.విద్యుత్ శాఖ పాత పోల్స్ గుర్తించి మార్పిడి చేయాలని, లూస్ లైన్స్ వెంటనే సరిచేయాలని, మెయిన్ సెంటర్లలో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య శాఖ వృద్ధులు, గర్భిణీల ఆరోగ్యాన్ని ఇంటింటికి వెళ్లి పర్యవేక్షించాలని, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి మందులు అందించాలని సూచించారు. విద్యా శాఖ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులు, చిన్నారులకు



పోషకాహారంపై అవగాహన కల్పించాలని, ఎన్ఆర్ఈజీఏలో పని కోరిన వారికి వెంటనే పని కల్పించాలని, జాబ్ కార్డులు త్వరగా జారీ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి స్ట్రీట్ లైట్స్, మురికి కాలువలు, నీటి సరఫరా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, రెవెన్యూ జీపీఓ దేవేంద్ర, పోలీస్ వి.పి.ఓ కొమురయ్య, వ్యవసాయ ఏఈఓ లలిత, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేశం, లైన్మేన్ నరసింహారెడ్డి, స్కూల్ హెచ్ఎం స్వామిరెడ్డి, ఎన్ఆర్ఈజీఏ శేఖర్, హెల్త్ సిబ్బంది రేణుక, లత, పంచాయతీ కార్యదర్శి పద్మ, వార్డు సభ్యులు మల్లేశ్, మౌనిక మల్లేశం, సతీష్, వెంకటరెడ్డి, రాములు, అనిల్ కుమార్, పావని చంద్రమౌళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 27.

సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో మసీద్ బండ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల మరియు కొత్తగూడ జెడ్పీహెచ్ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఆలే ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, పేద విద్యార్థులకు సహాయం చేయడానికి మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందంజ లో ఉంటుంది. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్,పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణమైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా మసీదుబండ జడ్.పి.హెచ్. హైస్కూల్, కొత్తగూడ జెడ్పీహెచ్ పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థిని ,విద్యార్థులకు అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి,ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ మా కుటుంబంలో అందరికీ విద్య అంటే చాలా ఇష్టమని, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నామని తెలిపారు, మా నాన్నగారు మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని, ఆయన వారసుడిగా కొన్ని సంవత్సరాల నుండి నేను ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ఈ స్టడీ మెటీరియల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు



చేయించామని, విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు, భవిష్యత్తులో కూడా మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, పవన్ కుమార్ , నాయకులు సదానంద్ యాదవ్, మహేష్ యాదవ్,శ్రీశైలం యాదవ్, ఆంజనేయులు సాగర్, లక్ష్మణ్, అరవింద్, గణేష్, పద్మ, రవి నాయక్, విష్ణు ,శ్రీనివాస్ యాదవ్ , శ్రీనివాస్, అరుణ్, శ్రీకాంత్, కల్యాణ్, రాము, కిరణ్, కృష్ణ, మహేందర్, రంగారెడ్డి, రామిరెడ్డి, జయరాం, కిరణ్, బ్రహ్మం, వెంకటేష్, నాగులు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# రాయిపల్లి పాఠశాలలో దాతల సాయంతో విద్యార్థులకు బ్యాగులు పెన్సిళ్లు పంపిణీ



సంగారెడ్డి డిసెంబర్ 27 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలంలోని రాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పెన్సిళ్లు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి మానేరు గ్రామ సర్పంచ్ బస్వరాజ్ పోటీలు ప్రధానోపాధ్యాయులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో విద్యార్థులు విద్యాసామాగ్రి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ముందుకెళ్లాలంటే బ్యాగు పలక బలపం పెన్సిల్ మొదలు అవసరం కాబట్టి విద్యార్థులకు అందజేసేది మొదలు పలక బలపం పెన్సిల్ ఇలాంటివి అందజేసిన వారు దైవ సమానులు అని విద్యార్థులు పేర్కొంటారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెరగాలంటే చిన్నతనం నుంచి పెన్సిల్లు రబ్బర్లు ఇచ్చి వాళ్ళ నిర్వరిచే విధానంలో పాల్గొనాలని ఆయన చెప్పారు. చిన్న చిన్న గ్రామాల్లో ప్రతి విద్యార్థులు చిన్నారులు గర్వపడు విధంగా విద్యార్థులు బోధన సరిపోవాలని ఆయన తెలిపారు.

## సర్పంచ్ ఐన ఫోటోగ్రాఫర్ ను సన్మానించిన ఫోటో గ్రాఫర్లు



జనగామ జిల్లా కొడకండ్ల మండలం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 27:

మండలంలోని గిర్నీతండా గ్రామంలో జరిగిన స్థానిక ఎన్నికలలో గిర్నీ తండాలో వృత్తి రీత్యా ఫోటోగ్రాఫర్ ఐన దారావత్ సుధీర్ గెలుపొందడంతో దేవరుప్పుల మండల ఫోటోగ్రాఫర్స్ ఆయనను శనివారం పెద్ద ఎత్తున సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,ఉపాధ్యక్షుడు నల్ల సతీష్ , జనగామ జిల్లా నాయకులు అమృతం అంజనేయులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు బండారి యాదగిరి, గుమ్మడవెల్లి సోమన్న, నల్ల నర్సింహ, వెంకటేశ్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించిన ఫైర్ ఆఫీసర్ శ్రీరాములు

జనగాం జిల్లా కొడకండ్ల (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 27.

కొడకండ్ల మండల కేంద్రంలో ఫైర్ సేఫ్టీ పై హోటల్ యజమానులకు, వ్యాపారస్తులకు, గృహ వినియోగదారులకు ఫైర్ ఆఫీసర్ సి.హెచ్. శ్రీరాములు శనివారం అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఫైర్ సేఫ్టీ సిలిండర్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్యాస్ వినియోగించే పద్ధతులు, గ్యాస్ వాసన వచ్చిన, లీకైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివరించారు. క్రమం తప్పకుండా గ్యాస్ పైపును చెక్ చేసుకోవాలని, ఆరు నెలలకు ఒకసారి గ్యాస్ పైపును మార్చుకోవాలని, సిలిండర్ తీసుకున్నప్పుడు సీల్ తో పాటు వాచర్ సరిగా ఉందా లేదా చెక్ చేసుకోవాలని, రెగ్యులేటర్ ను మూడు నెలలకు ఒకసారి పరిశీలించుకోవాలని వ్యాపారస్తులకు ప్రజలకు సూచించారు. ప్రమాదవశాత్తు ఏదైనా గ్యాస్ ప్రమాదాలు జరిగినచో 8712699348 నెంబర్ కు కాల్ చేయవలెనని తెలిపారు.

## పాడిచిన్ పల్లి గ్రామంలో బోరు వేసిన సర్పంచ్

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 27:(తెలంగాణ పత్రిక)



పొడిచన్ పల్లి గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఎలాంటి నీటి సమస్య రాకుండా నీటి పరిష్కారానికి 1,4,5,8,12 వార్డులలో 5 బోర్లు నూతన సర్పంచ్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర వెంకయ్య, ఉప సర్పంచ్ బుగ్గార సంతోష్ రెడ్డి, నాయకులు రజినీకాంత్ రెడ్డి, వార్డు మెంబర్స్ నారని భూమిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫైట్ మాస్టర్ గా ఎదిగిన శ్రీరాములపేట యువకుడు

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన అంబాల హరీష్ సినీ ఫీల్డ్ లో అంచెలంచెలుగా ఎదుగుతూ, ఫైట్ మాస్టర్ గా రాణిస్తూ, దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో సాయికుమార్ నటిస్తున్న చిత్రానికి తొలిసారిగా ఫైట్ మాస్టర్ గా నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ.. ఫైట్ మాస్టర్ అంబాల హరీష్ మాట్లాడుతూ.. ఉత్కంఠ భరితమైన యాక్షన్స్ సన్నివేశాలను అందించడానికి, సహకరించడానికి సంతోషిస్తున్నామన్నారు.

## గ్రామ అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ లో చేరిన మల్లన్నపల్లి సర్పంచ్..

-సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తాం...



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్రంలో హుజురాబాద్ నియోజకవర్గం లో స్థానిక పోరు తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు పెరిగింది.తాజాగా వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,హుజురాబాద్ లో ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నామని,గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా మంత్రి పొన్నం,ప్రణవ్ ను కోరారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం --- ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 27

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల నందు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవిస్తూ ఐకమత్యంతో జీవించాలని పిలుపునిచ్చారు అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిత్సోశీదని తెలిపారు... ఈ కార్యక్రమాలలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి ఉప సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్

- బిఆర్ఎస్ నాయకులు నరేష్ రెడ్డి రమేష్. నర్సింలు గౌడ్



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 27

అమరచింత మండల పరిధిలోని శనివారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు నరేష్ రెడ్డి ముదిరాజ్ రమేష్ నర్సింలు గౌడులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి గురించి మాట్లాడడం హాస్యాస్పద మనీ బిఆర్ఎస్ మండల నాయకులు విమర్శించారు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై మాట్లాడే ముందు అమరచింతలో రెండు సంవత్సరాల నుంచి మీరు ఏమి అభివృద్ధి చేశారు చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని వారు సవాల్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఎస్ ఏ రాజు రాజ్ కుమార్ చిన్న బాలరాజు అబ్రహం రమేష్ షంషీర్ లతోపాటు బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టైగర్ జోన్‌లో ఇసుక మాఫియా పంజా

-జన్నారం మండలంలో అక్రమ ఇటుక బట్టీల వెనుక పెద్దల హస్తం?

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 27:

అది ఒకవైపు అటవీ సంపదకు, వన్యప్రాణులకు నిలయమైన కవ్వాల్ టైగర్ జోన్. కఠినమైన వన్యప్రాణి సంరక్షణ చట్టాలు అమలులో ఉండాల్సిన చోట.. ఇసుక మాఫియా, ఇటుక బట్టీల యజమానులు ఆ నిబంధనలను చెల్లాచెదురు చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, జన్నారం మండలంలో అక్రమ ఇసుక రవాణా, అనుమతులు లేని ఇటుక బట్టీల దందా నిర్విరామంగా కొనసాగుతోంది. అడవిని హరిస్తున్న ఇసుక మాఫియా కవ్వాల్ కోర్ ఏరియాలోని వాగులు, వంకలే లక్ష్యంగా ఇసుక మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా విరుచుకుపడుతోంది. టైగర్ జోన్ పరిధిలో చిన్నపాటి శబ్దం కూడా నిషిద్ధమైన చోట, వందలాది ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తూ అటవీ ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయి. అధికారుల నిఘా కళ్లు గప్పి లేదా వారి సహకారంతోనే ఈ ఇసుక దోపిడీ సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ ఇసుకంతా నేరుగా




మండలంలోని అనుమతులు లేని ఇటుక బట్టీలకు చేరుతోంది. పర్మిషన్ లేదు.. పద్ధతి లేదు: 100కు పైగా బట్టీలు మండలంలో రోడ్డు పక్కనే వందకు పైగా ఇటుక బట్టీలు వెలిశాయి. వీటికి ఎలాంటి అధికారిక అనుమతులు లేవు. విద్యుత్ చౌర్యం: బట్టీల యంత్రాల కోసం నేరుగా విద్యుత్ తీగలకు లంగర్లు వేసి కరెంటును యథేచ్ఛగా వాడుతున్నారు. నాణ్యత లేని తయారీ: ఎక్కడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, కేవలం లాభార్జనే ధ్యేయంగా వేలల్లో ఇటుకలను సరఫరా చేస్తున్నారు. నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు ప్రభుత్వం ఇసుక రీచ్‌లపై ఎన్ని నిబంధనలు తెచ్చినా, జన్నారం మండలంలో మాత్రం అవేవీ అమలు కావడం లేదు. స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదని ప్రజలు బహిరంగంగానే



విమర్శిస్తున్నారు. "టైగర్ జోన్ రూల్స్ సామాన్యులకేనా? ఈ మాఫియాకు వర్తించవా?" అని స్థానిక నాయకులు ప్రశ్నిస్తున్నారు. డిమాండ్: తక్షణ చర్యలు అవసరం ఈ భారీ అక్రమ దందాపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో మరియు అటవీ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. టైగర్ జోన్ నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి. నిబంధనలు అతిక్రమించిన ఇటుక బట్టీలను సీజ్ చేయాలి.విధి నిర్వహణలో వైఫల్యం చెందిన మండల స్థాయి అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అడవిని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడాలని జన్నారం మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## కోడి కూతతో మొదలవుతున్న అక్రమ ఇసుక రవాణా... కునుకు తీస్తున్న అధికారులు

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా మానేరు తీరం నుండి అక్రమ ఇసుక రవాణా కోడికూతతో మొదలై, సూర్యోదయం వరకు ప్రతిరోజు సాగుతున్న కునుకు తీస్తున్న అధికారులు. మండలంలోని పోతిరెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక, చల్లూరు గ్రామాల మానేరు తీరం నుండి అక్రమ ఇసుక రవాణా దారులు ఇష్ట రాజ్యాంగ ఇసుకను దోచేస్తూ, అక్రమ రవాణాను మూడు పువ్వులు ఆరు కాయలుగా హనుమకొండ, హుజురాబాద్, కేశవపట్నం, కమలాపూర్, జమ్మికుంట పట్టణాలకు ట్రాక్టర్ ట్రిప్పుకు 5000 రూపాయల వరకు తీసుకుంటూ, యాచ్చేదగా ఇసుక వ్యాపారాన్ని కొన్ని ఏళ్లుగా చేస్తున్న, ఇంత వరకు అధికారులు అక్రమ ఇసుక రవాణా దారులపై ఉక్కు పాదం మోకపోవడం శోచనీయం. తెలంగాణ ప్రభుత్వం మల్లారెడ్డిపల్లిలో గృహ అవసరాలకై ప్రభుత్వ ఇసుక క్వారీని ఏర్పాటు చేసిన, వీణవంక మండలంలో అక్రమ



రవాణా తప్పడం లేదని, చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రభుత్వ ఇసుక క్వారీలతో మండలంలోని దాదాపుగా ప్రతిరోజు 300 ఇసుక లారీలలో హైదరాబాదుకు రవాణా జరుగుతుంది. రానున్న కాలంలో ప్రకృతి వైపరీత్యంతో సుడిగాలుల బీభత్సం, వడగాలుల బీభత్సం, బావులలో నీరు అడుగంటి పోవడం, సాగునీటికి, త్రాగు నీరు దొరకక, మండల ప్రజలు గోసపడే రోజులు



రాబోతున్నాయని, ప్రకృతి వనరులను కాపాడుకోవడానికి, మండల ప్రజలు సమయత్వం కావాలని,లేదంటే భవిష్యత్తు తరాలకు వ్యవసాయ భూములు బీడులుగా మారి, ఏడారులను తలపిస్తాయని, మానేరు తీర గ్రామాలు అక్రమ ఇసుక రవాణాను అరికట్టి , ప్రకృతి సమతుల్యాన్ని కాపాడాలని మేధావులు, ప్రకృతి ప్రేమికులు, మండల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

**-మొదటిపేజీ తరువాయి :** రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పాలకవర్గ ఎన్నికలు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన పాలకవర్గ ఎన్నికలు ఓరా హోరీగా జరగగా ముందుగా నామినేషన్ వేసిన వారిలో కొందరు విరమించుకోగా అందులో ఇద్దరు అభ్యర్థులుగా తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మోర రాజు మరియు బండి చైతన్య ఇద్దరు బరిలో దిగగా ఓటర్ అభ్యర్థులు 108 గాను 94 పోలు అవ్వగాసమీప అభ్యర్థి మోర రాజు పై బండి చైతన్య 22 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థి బండి చైతన్య మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకవర్గ ఎన్నికల్లో నన్ను అధ్యక్షునిగా బలపరిచి గెలిపించిన ప్రతి ఓటరు సభ్యులందరికీ పేరుపేరునా నమస్కారం తెలుపుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కొరకు నా వంతుల కృషి చేస్తూ గ్రామంలో



ప్రజలందరినీ కలుపుకు పోతూ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి ఆనందం, ఉపాధ్యక్షులుగా ఎగుమామిడివెంకట రమణారెడ్డి,సామల రమేష్, సామల గణేష్,బత్తిని మల్లేశం, కోడం రమేష్, కోశాధికారులుగా సుద్దాల కరుణాకర్,ఆసాని లక్ష్మారెడ్డి, సంయుక్త కార్యదర్శి మచ్చ విజయ్,క్యారం జగత్, సంస్కృతిక కార్యదర్శులుగా పడిగెల రాజు,జూకంటి



శివశంకర్,ప్రచార కార్యదర్శులుగా చేన్నమనేని ప్రశాంత్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎడమల బాల్రెడ్డి,రంగు అంజయ్య,కోశీడన్నపేట ఆంజనేయులు,జిందం సంతోష్,దొండడి రమేష్, విశ్వనాథుల రమేష్, పరికిపండ్ల రమేష్,ఎన్నికైనారు. ఎందుకైనా సభ్యులను గ్రామ సర్పంచ్ మోరలక్ష్మిరాజశీ, ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,ఎన్నికల అధికారి ఎడమల హనుమంత్ రెడ్డి, ఆలయ కమిటీ మెంబర్స్ తదితరులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆదర్శ గ్రామంగా పూసుకుంటను తీర్చిదిద్దుతాం

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 27, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని గిరిజన కొండరెడ్ల మారుమూల గ్రామమైన పూసుకుంటను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్లతో కలిసి మంత్రి పూసుకుంట గ్రామాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయిల్ పామ్ తోటలకు తగిన నీటి వసతి కల్పించేందుకు ఐటీడీఏ సహకారంతో సోలార్ విద్యుత్ ద్వారా ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను యాట్ల లోకనాథ్ రెడ్డి వ్యవసాయ పొలంలో ప్రారంభించారు. గిరిజన రైతులకు సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. అనంతరం గ్రామంలోని వితంతు మహిళ యాట్ల శ్రీదేవికి జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో





ఏర్పాటు చేసిన పిండి మిల్లును ప్రారంభించారు. అలాగే ఐటీడీఏ పరిధిలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేసి, యాట్ల రాజు రెడ్డి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ లైట్లు సహా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి గ్రామస్తులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల పూసుకుంట గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామస్తులతో నేరుగా సంభాషించి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రహదారులు, గృహాలు, ఉపాధి వంటి అంశాలపై గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి మంత్రి, ఎమ్మెల్యేలు సూచనలు చేశారు. పూసుకుంట గ్రామాన్ని మౌలిక వసతులతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, గిరిజన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలన్నాక గెలుపోటములు సహజం

**- ధైర్యంగా ఉండండి ప్రజలతో మమేకమవ్వండి**
**- ప్రజల మన్ననలే శాశ్వతం**
**- ప్రజలకు గుర్తుండిపోయే విధంగా సేవా దృక్పథం కలిగి ఉండాలి**
**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

ఆత్మకూర్: డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):

ఎన్నిక ఏదైనా గెలుపోటములు సహజమని ఓటమి తాత్కాలికమేనని ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం గొప్పదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆత్మకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన పాపని రూపాదేవి రవీందర్ లను పరామర్శించి ధైర్యాన్ని నూర పోశారు. అదేవిధంగా అగ్రంపాడ్, అక్కంపేట, నాగయ్యపల్లి, పెద్దాపూర్,కటాక్షపూర్,హౌస్ బుజుర్గ్, ఆత్మకూరు,గుడెప్పాడ్ గ్రామాలలో ఓటమిపాలైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను వారు



పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపుఓటములు సహజమని, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పం మాత్రం ఓటమితో ఆగిపోదని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన అభ్యర్థులు ప్రజల మనసుల్లో ఇప్పటికే గెలిచారని అన్నారు. స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ, భవిష్యత్తులో ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగాలని నాయకులు ధైర్యం చెప్పారు. పార్టీ ఎప్పుడూ తమ కార్యకర్తలు, నాయకుల వెంట ఉంటుందని, రానున్న రోజుల్లో గ్రామ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడతామని తెలిపారు. ఓటమిపాలైన అభ్యర్థులు నిరుత్సాహానికి లోనుకాకుండా ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లతాకుల సంజీవరెడ్డి, కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాపని రూపా దేవి రవీందర్ ,మాజీ వైస్ ఎంపీపీ రేవుడు సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ డాక్టర్ పైడి, నత్తి సుధాకర్, మండల తిరుపతిరెడ్డి, ఎర్ర తిరుపతిరెడ్డి, కేశవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షేక్ బందగి 86వ వర్ధంతి

దేవరుప్పుల, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు షేక్ బందగి 86వ వర్ధంతి వేడుకలను ఆయన స్వగ్రామమైన కామారెడ్డి గూడెం బస్సు స్టేజి సమీపంలో ఉన్న సమాధి, స్మారక స్థూపం వద్ద బందగి కుటుంబ సభ్యులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ ముస్లిం సోదరులు బందగి సమాధి వద్ద ప్రత్యేక నమాజు చేశారు. సమాధిపై మతపరమైన ప్రత్యేక శాలువాను కప్పి పూలు చల్లి నమాజు చేశారు. ఆయన నిజాం కాలంలో ప్రజల కోసం చేసిన పోరాటాన్ని, ఆనాటి జ్ఞాపకాలను



నెమరు వేసుకున్నారు. ఆ తర్వాత పక్కనే ఉన్న షేక్ బంధగి స్మారక స్తూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ



ప్రజానాట్య మండలి కళాకారుల ఆటపాటలు హోరెత్తించాయి. కార్యక్రమంలో బందగి వారసులు, కుటుంబ సభ్యులు సాబీర్ అలీ, కుదూస్, వాజిద్, జాకీర్, హుస్సేన్, గ్రామ ముస్లిం పెద్దలు, సిపిఐ జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటేందుకు సిద్ధమై బయటిదేరిన విద్యార్థులు

**-జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ**
**-తొమ్మిదవ తరగతి సంజీవని, పదవ తరగతి వరలక్ష్మి**

కోదాడ : డిసెంబర్ 27(తెలంగాణ పత్రిక)

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడకు గర్వకారణంగా నేడు కరీంనగర్ జిల్లా పెద్దపల్లి లో జరగనున్న రాష్ట్రస్థాయిలో కరాటే పోటీల్లో పాల్గొనడానికి కోదాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 9వ తరగతి సంజీవని, 10,వ తరగతి వరలక్ష్మి ఇద్దరు విద్యార్థినులు కరాటే పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను



ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం. స్వరూప రాణి ఆధ్వర్యంలో విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కఠోర సాధనతో కూడిన కరాటే విద్యలో వీరు రాష్ట్రస్థాయిలో విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇద్దరు విద్యార్థులకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, విజేతలుగా తిరిగి రావాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.ఈ పోటీల్లో విజయం సాధించి కోదాడ ప్రాంతానికి గౌరవాన్ని తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా 82వ వార్షికోత్సవ గుడిబండ దర్గా గంధం, ఉర్సు ఉత్సవాలు

కోదాడ : డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామం ఖాజా నగర్ దారుత్త సపుప్ ఆశ్రమము నందు ఖజాయో ఖాజా మోయినుద్దీన్ చిస్తి గరీబ్ నవాజ్ అజ్మీరి(ర) హజరత్ సర్ఫరాజ్ అలీ (ర) హజ్రత్ దిలావర్ అలీ వస్సీషా (ర) హజ్రత్ ఇపై ఖార్ అలీ షాహెవతన్ (ర) వర్ధంతి జ్ఞాపకార్థమున శుక్రవారం గంధం ఊరేగింపు సంబరాలను కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఖవ్వాలీ మేళతాళాలతో వేలాది మంది భక్తులు ఖాజా మోయినుద్దీన్ చిస్తి గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి వేలాది మంది హిందూ ముస్లిం భక్తులు హాజరై కులమతాలకు ఐక్యత ప్రదర్శించి భక్తితో దర్గా ఉర్సు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు డాక్టర్ మహమ్మద్ అసిఫ్ అలీ, గరీబుల్ వతన్ చిస్తీ ఇపై ఖారీ ఆధ్వర్యంలో ఉర్దూ తెలుగు ఉపన్యాసములు ఖతం, ఖురాన్, మహిపిలే దరూద్ షరీఫ్ ఖవ్వాలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనమైన ఉర్సు సంబరాలకు వివిధ రాష్ట్రాల నుంచి హిందూ ముస్లిం ఐక్యతతో స్థానిక గ్రామ భక్తులు పెద్దలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# తెలంగాణ జర్నలిస్టు సంఘాల - జేఏసీ రాష్ట్ర కో...కన్వీనర్ గా

తెలంగాణ పత్రిక, సూర్యాపేట డిసెంబర్ 27



సీనియర్ పాత్రికేయులు- కందుకూరి యాదగిరి నియామకం తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ రాష్ట్ర కో...కన్వీనర్ గా సూర్యాపేట జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయులు కందుకూరి యాదగిరి నియామకం అయ్యారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో యాదగిరి కి ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా Tuwjf రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, ఎజీూా అధ్యక్షులు ఆనించిన్ని వెంకటేశ్వర్లు,ూా×ఔజీూా అధ్యక్షులు కోటేశ్వరరావు లు మాట్లాడుతూ యాదగిరి గత నాలుగు సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయం అని తెలిపారు. ఆయన అసోసియేషన్ ద్వారా చేపట్టిన అన్ని కార్యక్రమాలను చూస్తున్నామని తెలిపారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ జేఏసీ ఎప్పుడు ఎలాంటి పిలుపునిచ్చిన తాము అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.

# అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.



బోధన్ మండలం :తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 27

బోధన్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు సహస్రనామార్చన గణపతి హోమం తదితర పూజలు నిర్వహించారు. తదుపరి జగ్జీవన్ గురుస్వామి చే సిర్ప సుదర్శన్, మోత్కూరి సాయిలు గురుస్వాముల 18వ సంవత్సరం శబరిమల యాత్రను పురస్కరించుకొని వారికి రుషితుల్య పూజ, ఆవబృత స్నానము, దండ ప్రధానోత్సవం జరిగాయి. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు భిక్ష నిర్వహించారు. సాయంత్రం ఋషి తుల్యులకు సన్మానశీ చేశారు. తదుపరి అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షులు శివన్నారాయణ కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# గండు వీరస్వామి దశ-దిన కర్మ కు హాజరైన సర్పంచ్ బాదావత్ నరేష్ నాయక్

తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం మల్లాయిగూడెం గ్రామం లో గుండు వీరస్వామి ఇటీవలే మృతి చెందారు. శనివారం దశ -దిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లాయి గూడెం గ్రామ సర్పంచ్ బాదావత్ నరేష్ నాయక్ హాజరై గుండు వీరస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని చేశారు.ఈ కార్యక్రమంలో మల్లయ్య గూడెం గ్రామ ఉపసర్పంచ్ జవ్వాజి లావణ్య, గోవిందు, వార్డు సభ్యులు,మల్లాయిగూడెం మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాపుగల్లు పీహెచ్ సి డాక్టర్ గా డాక్టర్ యశ్వంత్ కుమార్

కోదాడ; డిసెంబర్ 27(తెలంగాణ పత్రిక)



కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ గా డాక్టర్ యశ్వంత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టినారు. గతంలో మోతేలో విధులు నిర్వహించి కాపుగల్లు ప్రజా వైద్యశాలకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుగల్లు ప్రజా వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల ఆరోగ్యం కోసం నేను మా స్టాఫ్ సహకారంతో నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నది కావున ప్రజలు ప్రభుత్వ వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో విధులు నిర్వహించిన డాక్టర్ ధర్మతేజ ఆర్బిఎస్కె కు వెళ్లడం జరిగింది.

## ఐలు తరపున పోటీ చేస్తున్న "మందడపు"



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక డిసెంబర్ 27

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న మందడపు శ్రీనివాస రావు శనివారం నాడు హైకోర్టు ప్రాంగణం లోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయం లో తన నామినేషన్ డాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారధి ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్లు జలసూత్రం శివరామ్ ప్రసాద్, ఏడునూతల శ్రీనివాసరావు, ఐలు మహిళా వింగ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐలు నాయకులు కటికం పుల్లయ్య, రావిలాల రామా రావు, కిలారు పురుషోత్తం రావు, పోశం భాస్కర రావు, వుడతనేని శ్రీనివాస రావు, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, దేశబోయిన రాజేంధర్, దూదిపాల రవి కుమార్ పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్న సర్పంచులు కొర్ర రవి నాయక్.

-పుప్పాల చిన్న గంగారం.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి దేవుని గుట్ట తండా బస్వాపూర్ గ్రామాల్లో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జీవాలకు నట్టల నివారణ మందులను సర్పంచుల చేతుల మీదుగా మూడు గ్రామాలలో పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని జీవాలకు ఉచితంగా నటుల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ పుప్పల చిన్న గంగారం దేవుని గుట్ట సర్పంచ్ కోర్ర రవి నాయక్ ఉపసర్పంచ్ గూగులోత్ లక్ష్మణ్ కొత్తపల్లి వార్డు మెంబర్ పుప్పల వజంత బస్వాపూర్ సర్పంచ్ పుట్ట శ్రీధర్ వార్డ్ మెంబర్ పాషా పశు వైద్య సిబ్బంది మంజుల సుధీర్ గోపాలమిత్ర రాములు అటెండర్ సతీష్ జీవాల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి ఎంపిక.

-అభినందనలు తెలిపిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27.

కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యోగేశ్వర్ సింగ్ ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలో అండర్ 14 ఖో ఖో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల పిఈటి పత్తి సాయికుమార్ తెలిపారు. డిసెంబర్ నెల 31న. వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న అండర్ 14 ఖోఖో రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో యోగేశ్వర్ సింగ్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థి యోగేశ్వర్ సింగ్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ కాలిక్ వార్డెన్ ఆయాజ్ పీఈటి పత్తి సాయికుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ సేవలు అభినందినీయం

-నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ

మునగాల : డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం శనివారం కూడా కొనసాగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని మునగాల మండల ఎండిఓ కె.రమేష్ దీన్ దయాల్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ



సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జాతీయ సేవా పథకం ద్వారా శారీరక, మానసిక, సామాజిక దృఢత్వం విద్యార్థులకు చేకూరుతుందని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక దృఢత్వం ద్వారా విద్యార్థులు ఏకాగ్రతను పొందగలుగుతారని ఆయన అన్నారు. గ్రామంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన పరిశీలించి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను అభినందించారు. శనివారం సేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో నిన్న తీసిన కాలువలలోని మట్టిని ట్రాక్టర్ల ద్వారా బయటికి తరలించడం, దేవాలయానికి ఆనుకొని ఉన్న కోనేరు చుట్టూ ఉన్న కంప చెట్లను, చెత్త చెదారంను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, గ్రామ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, విద్యార్థులు, గ్రామ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాల బారిన పడవద్దు తస్మాత్ జాగ్రత్త

-మీ వాహనంపై పోలీసు, ఆర్టిఏ చలానా ఉందంటూ ఫేక్ లింక్ లు వస్తుంటాయి జాగ్రత్త

-ఏమిటని చూద్దామని ఓపెన్ చేశారంటే అంతే సంగతులు సైబర్ నెరగాల ఉచ్చులో పడ్డట్టే

-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

సూర్యాపేట : డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

మొబైల్ ఫోన్స్ కు వాట్సప్ గ్రూపుల ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ఏపీకే ఫైల్స్ సందేశం పంపించి వాటిని అనుసరించేలా చేసి మొబైల్ హ్యాక్ చేసి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తారు. సైబర్ మోసగాళ్లు, ఏపీకె ఫైల్స్ అనేవి సైబర్ మోసగాళ్ల ఎత్తుగడ మాత్రమే, ఏపీకె ఫైల్స్ అత్యంత ప్రమాదకరం వీటిని అనుసరిస్తూ మొబైల్ యాప్ లు డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చేస్తే సైబర్ మోసగాళ్ళు మొబైల్ డాటా దొంగిలించి హ్యాక్ చేసి ఆర్థిక నష్టం కలిగిస్తారు. అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్స్ కు సందేశం రూపంలో వచ్చే ఏపీకె ఫైల్స్ ను ఎవరు డౌన్లోడ్ చేయవద్దు అని ఈ సందర్భంగా కోరారు. ఆర్టిఏ చలాన్, టిఎస్ పోలీస్ చలాన్ ప్రభుత్వ పథకాలు




అంటూ వాట్సప్ గ్రూపుల ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసి వాటిని మొబైల్ ఫోన్స్ లో డౌన్లోడ్ చేసుకునేలా ప్రేరేపిస్తారు, ఏపీకే ఫైల్స్ ను మొబైల్ లో డౌన్లోడ్ చేస్తే మొబైల్ పూర్తిగా సైబర్ మోసగాళ్ల ఆధీనంలోకి వెళ్తుంది వారు మీ మొబైల్ ను వినియోగించి మీ బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును దొంగలిస్తారు, ఇలాంటి ఏపీకే ఫైల్స్ ను ఎవరు నమ్మవద్దు అని సూచించారు. ఈ ఏపీకే ఫైల్స్ అనేవి సైబర్ మోసగాళ్ల సృష్టి అని తెలిపారు. వీటిని డౌన్లోడ్ చేసి అనుసరిస్తే ఫోన్ హ్యాక్ అయినట్లే. ఇటీవల సైబర్ మోసగాళ్లు కొత్త పన్నాగంతో ముందుకు వస్తున్నారు. పోలీస్ చాలన్ ఊూ చాలన్, ప్రభుత్వ పథకాలు పేరుతో నకిలీ ఏపీకే ఫైల్ లింకులు పంపుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ లింక్‌ను ఓపెన్ చేస్తే వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఫోన్ డేటా దొంగిలించే ప్రమాదం ఉంది. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి లింకులు క్లిక్ చేయకూడదు. అధికారిక సమాచారం కోసం మాత్రమే ప్రభుత్వ వెబ్‌సైట్లు, అధికారిక యాప్‌లు ఉపయోగించాలి. అనుమానాస్పద లింకులు, సందేశాలు అందిన వెంటనే వాటిని పోలీస్ శాఖకు తెలియజేయాలను ఎస్పీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "సైబర్ మోసగాళ్ల పన్నాగాలకు లోనుకాకండి. మీ భద్రత కోసం అప్రమత్తంగా ఉండండి అన్నారు.

# ఇన్ఫర్మేషన్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్వ సూపర్ మార్కెట్

-ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక ):-

హయత్ నగర్ ఇన్ఫర్మేషన్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్వ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,బి.ఎన్.రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మొద్దు లచ్చి



రెడ్డి మాట్లాడుతూ,ఇన్ఫర్మేషన్ కాలనిలో నూతనంగా ప్రారంభమైన సత్వ సూపర్ మార్కెట్ స్థానిక ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలతో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థలు కాలనీ అభివృద్ధికి,స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.సూపర్ మార్కెట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బండారి భాస్కర్,బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వీర్ బాల్ దివాస్ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పెయింటింగ్ పోటీల నిర్వహణ

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,27 (తెలంగాణ పత్రిక):

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటన మేరకు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో విద్యార్థిని విద్యార్థులకు వీర్ బాల్ దివాస్ వీరత్వం పై పాఠశాల స్థాయిలో ఈ సంవత్సరం ధైర్య సాహసాలను ప్రదర్శన వీర బాలలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు విద్యార్థులకు డ్రాయింగ్ పెయింటింగ్



కథలు చెప్పడం నినాదాలు చేయడం వంటి పోటీలను నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేయడం జరిగిందన్నారు. దివాస్ నేపథ్యంలో వీరు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులు వీరు ఆనంద్ కుమార్ సాయబులో జన్మించారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు శ్రీనివాసరావు నరసింహారెడ్డి ఖాదర్బాషా రాము వెంకట్రెడ్డి పద్మజ వాణిశ్రీ శైలజ అర్చన మహేష్ తతలు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి మాత దేవాలయ ప్రాంగణంలో మహా చండీ హోమం

-ప్రత్యేక పూజలు పాల్గొన్న నీలం మధ

-ఆలయ అభివృద్ధికి కృషి కృషి చేస్తా

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,37 (తెలంగాణ పత్రిక):

మండల పరిధి మన్నె వార్ జలాల్పూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ మహంకాళి మాత దేవాలయ ప్రాంగణంలో మూడు రోజులపాటు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం మొదటి రోజు గణపతి హోమం పుణ్యవచనం అఖండ దీపారాధన మహా చండీ హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అటవీ



ప్రాంతంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అద్భుతం అన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తానని అన్నారు.



అనంతరం ఆలయ నిర్వాహకులు సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం నందు వేలం పాట

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 27:(తెలంగాణ పత్రిక)

కార్యాలయంలో కార్యనిర్వాహణాధికారి గారు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుధాకర్ రెడ్డి గారు, ఆలయ ముఖ్య అర్చక రవికోటి శంకర్ శర్మ, దేవస్థానం సిబ్బంది, పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది మరియు టెండర్ దార్ల సమక్షంలో సీల్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది, 1. దేవస్థానం వద్ద కొబ్బరికాయలు (1,10,30,000/-) 1కోటి 10లక్షల 30వేలకు దరంకర్ లింగాజీ మెదక్ గారు హక్కు పొంది ఉన్నారు 2. దేవస్థానం వద్ద అమ్మవారి ఒడిబియ్యం (91,00000/-) 91 లక్షలకు వా.జనార్ధన్ రెడ్డి ఎల్లాపూర్ గారు హక్కు పొంది ఉన్నారు, మరియు మిగతా టెండర్లు 3. దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు సరైన వేలం పాట రానందున వాయిదా వేయడం జరిగింది, 4. జాతరలో ఎంటర్టైర్మెంట్ అండ్ ఎగ్జిమీషన్ నిర్వహించుకునే హక్కు వేలం పాటలో ఎవరు పాల్గొనందున వేళమును వాయిదా వేయడం జరిగింది.



# ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రంగి కృష్ణ

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,27 (తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన మండల పరిధి మన్నె వారి జలాల్పూర్ గ్రామానికి చెందిన రంగి కృష్ణ ను గత మూడు రోజుల క్రితం బి ఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఆయా గ్రామాల నుంచి గెలుపొందిన సర్పంచుల మద్దతు గత మూడు రోజుల క్రితం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన విషయం తెలిసిందే. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మాజీ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, ధర్మారం మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, కుకునూరు సర్పంచ్ మహేందర్ రెడ్డి, బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్, మరికొంతమందితో కలిసి నిన్నకాక మొన్న గెలుపొందిన సర్పంచుల తో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రంగి కృష్ణ మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన 73వ హక్కు ప్రకారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచుల హక్కులను కాపాడుకోవడానికి అందరం సమిష్టింగా కృషి చేస్తామన్నారు. ఏ సర్పంచ్ కు ఆపద వచ్చిన ముందుండి పరిష్కరిస్తానని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేయడంలో కాలయాపన చేస్తే సర్పంచ్లను కూడగట్టుకొని సాధించుకుంటామన్నారు. మాజీ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ మాట్లాడారు. గతంలో రెండు పర్యాయాలు పార్టీలకతీతంగా ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మాజీ సర్పంచులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం గెలుపొందిన సర్పంచులు బీసీ వర్గానికి చెందిన రంగి కృష్ణను సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ ఉపాధ్యక్షులు రంగారెడ్డి మెదక్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు కోదండ కృష్ణ గౌడ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్ మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ శంకర్ రెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి సేవాదళ్

-ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి పాల్గొన్న నాగాసీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక డిసెంబర్ 27

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సేవాదళ్ సర్వసభ్య సమావేశం చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .ఈ సమావేశానికి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న , సేవాదళ్ ప్రతినిధులు ముఖ్య నాయకులు కాంగ్రెస్ శ్రేణులతో కలసి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముకలాంటిదని పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల మధ్య ఉండి సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత సేవాదళ్కే దక్కుతుందని ఆయన అంటూ , కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడటం పార్టీ విధానాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో సేవాదళ్ పాత్ర కీలకమని అన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవాదళ్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు ,జిల్లా అధ్యక్షులు తేశబోయిన. నర్సింహారావు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ ధర్మారావు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి ,బొజ్జనాయక్ నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు,సేవాదళ్ ,యూత్ కాంగ్రెస్ , నాయకులు పాల్గొన్నారు .

# మాడ్రన్ కబడ్డీలో దూసుకుపోతున్న కరీంనగర్ జిల్లా జట్టు

-రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన.
-జట్టుకు ఉత్తేజాన్నిస్తున్న జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు.

హుజురాబాద్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో రెండవ రోజు లీగ్ దశలో కరీంనగర్ జిల్లా జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి ప్రత్యర్థులను చిత్తు చేసింది.మొదటిమ్యాచ్ లో సంగారెడ్డి జిల్లా జట్టు 22 పాయింట్లు సాధించగా కరీంనగర్ జిల్లా జట్టు 70 పాయింట్ల తో ఘన విజయం సాధించింది. రెండవ మ్యాచ్ లో వరంగల్ జిల్లా జట్టు 26 పాయింట్లు సాధించగా కరీంనగర్ జిల్లా జట్టు 47 పాయింట్ల తో విజయం సాధించారు.కరీంనగర్ జిల్లా జట్టును అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు దగ్గరుండి ఉత్తేజ పరిచాడు.అనంతరం సంపత్ రావు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన రెండు మ్యాచ్ ల్లో జిల్లా జట్టు సభ్యులు కలిసికట్టుగా ఆడి అద్భుత విజయాలు సాధించారని కొనియాడారు.రాబోయే మ్యాచ్ లల్లో కూడా ఇదే రకమైన ప్రతిభను కనబరుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అద్భుత ప్రతిభ



కనబరిచిన కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులను మోడ్రన్ కబడ్డీ ఫౌండర్ కోటం రాంరెడ్డి,జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తో పాటు కార్యదర్శి మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాడ గౌతంరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆదర్శ గ్రామంగా పూసుకుంట ని తీర్చిదిద్దుతాం

– మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక, దమ్మపేట(డిసెంబర్ 27)

దమ్మపేట మండలంలో గిరిజన కొండరెడ్ల మారుమూల గ్రామమైన పూసుకుంట గ్రామాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం అందించిన ఆయిల్ ఫామ్ తోటలకు తగిన నీటి వసతి కల్పించేందుకు ఐటీడీఏ సహకారంతో సోలార్ విద్యుత్ ద్వారా ఏర్పాటు చేసిన బోరు, మోటార్ ను యాట్ల లోకనాథ్ రెడ్డి వ్యవసాయ పొలంలో ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని వితంతు మహిళ యాట్ల శ్రీదేవి పిండి



మిల్లును ప్రారంభించడంతో పాటు ఐటీడీఏ పరిధిలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించి, యాట్ల రాజు రెడ్డి ఇంటి నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. సోలార్ విద్యుత్ లైట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి గ్రామస్తులకు అంకితం చేశారు. ఇటీవల ఈ గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ గ్రామస్తుల ద్వారా వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పూసుకుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కి ఐటీడీఏ పీవో కి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు రావు గంగాధర్ రావు, కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, కాకా రమేష్, బొల్లికొండ ప్రభాకర్ పలు శాఖల అధికారులు నాయుదు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెచ్చదనం కోసం ఇంట్లో నిప్పల కుంపటి

-అర్థరాత్రి వేళ విషవాయువులకు ముగ్గురు మృతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

చలికాలం నేపథ్యంలో గదిలో వెచ్చదనం కోసం మంట రాజేసి ఒక కుటుంబం నిద్రించింది. విష వాయువులు వెలువడంతో ఒక వృద్ధురాలు, ముగ్గురు పిల్లలు మరణించారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్లోని చాప్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చాప్రాకు చెందిన ఒక కుటుంబం గురువారం రాత్రి వేళ గదిలో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటి వెలిగించారు. తలుపులు, కిటికీలు మూసేశారు. ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఆ గదిలో నిద్రించారు. కాగా, బొగ్గుల కుంపటి మండటంతో ఆ గదిలో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయాయి. విషపూరిత కార్బన్ మోనాక్సైడ్ పేరుకుపోయింది. దీంతో ఆ గదిలో నిద్రించిన ఎనిమిది మంది స్పృహ కోల్పోయారు. శుక్రవారం తెల్లవారుజామున కింది అంతస్తులో నివసించే బంధువులు పైకి వెళ్లి చూశారు. ఆ గదిలో ఉన్న వారి పరిస్థితి చూసి ఆందోళన చెందారు. మరోవైపు వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. మూడేళ్ల తేజాంష్ కుమార్, ఏడు నెలల గుడియా కుమారి, ఆదియా కుమారి, 70 ఏళ్ల కమలావతి దేవి అప్పటికే మరణినంచినట్లు డాక్టర్లు నిర్ధారించారు. 25 ఏళ్ల ఆర్య కుమారి, 24 ఏళ్ల ఆర్య సింగ్, 25 ఏళ్ల అనిషా, 35 ఏళ్ల అమిత్ అలియాస్ సోనుకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఆ తర్వాత బొగ్గుల కుంపటి ఉంచిన గదిని పరిశీలించారు. ఫోరెన్సిక్ బృందాన్ని పంపి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు శీతాకాలంలో మూసి ఉన్న బెడ్ రూముల్లో బ్రజియర్లు, హీటర్లు, బ్లోయర్లను ఉపయోగించవద్దని ఆ జిల్లా అధికారులు సూచించారు. నిద్రించే గదిలో సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలని కోరారు. తద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

# మాసబ్ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

మాసబ్ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. మాసాబ్ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వీల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

ఎటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ..

రంగంలోకి దిగిన పోలీసులు..దర్యాప్తు ముమ్మరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9 లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

# టిప్పర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం తప్పింది. కంది వద్ద జాతీయరహదారిపై ఆగి ఉన్న టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో 22 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. మెదక్ నుంచి పటాన్‌చెరుకు ఆర్టీసీ బస్సు వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అరగంట ముందే శివంపేట వద్ద ఓ స్కూటీని ఢీ కొట్టినట్లు చెబుతున్నారు. క్షతగాత్రులను సంగారెడ్డి జిల్లా ప్రభుత్వఆస్పత్రికి తరలించారు.